ANDHRA BHOOMI SECUNDERABAD Phone No. 74083.

ఉదయం ★★ Regd. A-394.

ఆంధ్రభూమి

ఎడిటర్: గో రా శా స్త్రి

సంపుటి: 2 సంచిక: 170 ★ సికిందరాబాద్, 4-4-1962 బుధవారం ★ 6 పేజీలు: 7 నయా పైసలు

ఆంధ్ర భూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 28-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-20
నెలకు	రు. 2-85	రు. 2-50

ఆంధ్ర భూమి ప్రకటన రేట్లు

క్యాబినెట్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం॥ 18	4-00
100 అం 12 నెలకు	"	3-00
కంపెనీలు హెండరు, కోరు నోటీసులు	"	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	"	4-00

110299

పార్లమెంటరీపార్టీ నాయకుడుగా తిరిగి శ్రీ నెహ్రూ ఏకగ్రీవ ఎన్నిక

సుదీర్ఘ కరతాళధ్వనుల మధ్య మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా చే ప్రధాని పేరు ప్రతిపాదన

భారత భాగ్య విధాతకు శ్రీ మొరార్జీదేశాయ్ ప్రభృతుల జోహార్లు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

మరో అయిదేళ్ళపాటు కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ నాయకుడుగా శ్రీ నెహ్రూ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ శ్రీ నెహ్రూను నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్న ఫలితంగా, తృతీయ సాధారణఎన్నికల అనంతరం నూతనప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే అధికారాన్ని అయనకు ఇచ్చినట్లు అందుకు అయన్ను ఆదేశించినట్లయింది.

పార్టీ సమావేశం నేడు జరిగినప్పుడు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా హర్షధ్వానాల మధ్య ప్రధాని పేరు ప్రతిపాదించారు.

మంత్రులు శ్రీయుతులు హాఫిజ్ మహమ్మద్ ఇబ్రాహీం, జగజీవన్ రామ్, కె. సి. రెడ్డి, శ్రీమతి సరోజినీనాయుడు బలపరిచారు.

మరో పేరేది ప్రతిపాదించబడనందున సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ మొరార్జీదేశాయ్ తిరిగి పార్టీ నాయకుడుగా శ్రీ నెహ్రూ ఎన్నికైనట్టు సుదీర్ఘ కరతాళ ధ్వనుల మధ్య ప్రకటించారు.

ఈసమావేశానికి కాంగ్రెస్ అధ్యక్షుడు చింతిస్తున్నానని శ్రీ నెహ్రూ తన సందేశంలో విచారం వెలిబుచ్చారు

"అనేక పర్యాయాలు నా కార్యకలాపాలకు అనారోగ్యం అడ్డువచ్చింది. అనారోగ్యం అడ్డువచ్చి నప్పుడల్లా నాకు కెడ్డ చి రా కు కలి గే ది" అన్నారు నెహ్రూ.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న ప్రధానమైన విధానాలు, ఓటర్లచే ధృవీకృతమైన విధానాలు అందరికీ సువిదితమైనవేనని, ఈ విధానాలను మనం ఎంతవరకు ఆమోదించి, అమలు పరిచామో అనే విషయం మీద ఆధారపడిఉంటుందని శ్రీ నెహ్రూ తన సందేశంలో వక్కాణించారు.

కాంగ్రెస్ పార్టీ విధానాలను, కార్యక్రమాలను పార్లమెంటులో కాని, మరెక్కడ కాని కార్యరూపంలో పెట్టేటప్పుడు పార్టీ సభ్యులు సమర్థవంతగా వ్యవహరించవలెనని, కడకు ప్రతివాణుల సుహృద్భావాన్ని అవగాహననుకూడా చూరగొన్నట్టుగా మన ప్రవర్తన ఉండాలని, శ్రీ నెహ్రూ తన సందేశంలో ఉద్ఘాటించారు. ఉమ్మడి సంప్రదింపుల ద్వారా ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ, క్రమశిక్షితమైన, సునిర్మితమైన సమైక్యమైన వర్గంగా పార్టీ వ్యవహరించాలని కూడా శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

పార్టీ సభ్యులు అవలంబించే దృష్టి సమన్వయ సంయుతమైనదిగా ఉండవలెనని, భారత ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలనే ఆకాంక్ష ప్రబలంగా ఉండాలని నెహ్రూ తన సందేశంలో ఉద్బోధించారు.

పార్టీ సమావేశానికి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, పార్టీ నాయకుడుగా శ్రీ నెహ్రూ పేరులను ప్రతిపాదించగా హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం, బలపరిచారు

శ్రీ జగ్‌జీవన్ రాం, శ్రీ కె.సి. రెడ్డి, శ్రీమతి సరోజినీనాయుడు కూడా బలపరిచారు. నాయకుడుగా నెహ్రూ పేరుతప్ప మరెవ్వరి పేరు ప్రతిపాదించబడలేదు.

శ్రీ మొరార్జీదేశాయ్ తదితరులు ఉపన్యాసకులు. శ్రీ నెహ్రూ దేశానికి చేసిన సేవను ప్రశంసిస్తూ సమావేశంలో మాట్లాడారు

ఒక్క కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీకే కాక, యావద్భారత జాతి గుర్తించిన ఏకైక నాయకుడు శ్రీ నెహ్రూయేనని శ్రీ దేశాయ్ అన్నారు మానవులలో మహోదాత్తుడు నెహ్రూ అని శ్రీ సిన్హా జోహార్లు సమర్పించారు శ్రీ నెహ్రూకు త్వరలోనే ఆరోగ్యం చేకూరగలదన్న ఆశాభావాన్ని శ్రీ కె. సి. రెడ్డి ప్రకటించారు.

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

శ్రీ విష్ణు సాహీ ప్లానింగ్ కమిషన్ సభ్యుడుగా నియమించబడ్డారు. ఆయన ఏప్రిల్ 16వ తేదీన తన కార్యభారం స్వీకరిస్తారు

'చేసిన వాగ్దానాలను చెల్లించుకున్నప్పుడే మన ఆశయాలకు సాఫల్యం'

తుడు శ్రీ సంజీవరెడ్డి కూడా హాజరైనారు.

అస్వస్థతవల్ల వీలైనంత ఎక్కువగా విశ్రాంతి తీసుకోవలసి ఉన్న కారణంగా సమావేశానికి రాజాల నందుకు తన విచారాన్ని వ్యక్తంచేస్తు ప్రధానినెహ్రూ సందేశం పంపారు.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో తెలిపిన తరువాత ఎన్నికలలో ప్రజలు ధృవీకరించిన ముఖ్యమైన మన విధానాలు సుస్పష్టం కావు మనతో అంగీకరించిన దానికి అనుగుణ్యంగా ప్రజలకు మనమిచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకోవలసి ఉన్నది అని ఆయన అన్నారు అస్వస్థతగా ఉన్న కారణాన వైద్యుల సలహాపై విశ్రాంతి తీసుకుంటున్న శ్రీ నెహ్రూ పార్టీ సమావేశానికి హాజరు కాలేకపోయారు. పార్టీ సమావేశం పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాలులో జరిగింది.

నాయకుని ఎన్నిక కార్యక్రమం పట్టుమని పదిహేను నిమిషాలైనా పట్టలేదు. ఉపన్యాసకులు పార్టీనాయకుడుగా శ్రీ నెహ్రూ పేరును సూచించినప్పుడల్లా సభ్యుల హర్షధ్వనాలు మిన్నుముట్టినవి.

శ్రీ నెహ్రూ పార్టీ నాయకుడుగా తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన తరువాత ఆయన పార్టీ సభ్యులకు పంపిన సందేశాన్ని శ్రీ మొరార్జీదేశాయ్ చదివి వినిపించారు తాను అస్వస్థతగా ఉన్న కారణంగా పార్టీ సమావేశానికి రాలేక పోయినందుకు శ్రీ నెహ్రూ తన సందేశంలో విచారం వెలిబుచ్చారు. "అనేక పర్యాయాలు నా కార్యకలాపాలకు అనారోగ్యం అడ్డువచ్చింది. అనారోగ్యం అడ్డువచ్చి నప్పుడల్లా నాకు కెడ్డ చి రా కు కలి గే ది" అన్నారు నెహ్రూ.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న ప్రధానమైన విధానాలు, ఓటర్లచే ధృవీకృతమైన విధానాలు అందరికీ సువిదితమైనవేనని, ఈ విధానాలను మనం ఎంతవరకు ఆమోదించి, వాటిని ఆచరణలో పెడతామన్నా దాని పైనే, ప్రజలకు మనం ఇచ్చిన వాగ్దానాలను నిలబెట్టుకొనడం ఆధారపడిఉంటుందని శ్రీ నెహ్రూ తన సందేశంలో వక్కాణించారు.

కాంగ్రెస్ పార్టీ విధానాలను, కార్యక్రమాలను పార్లమెంటులో కాని, మరెక్కడ కాని కార్యరూపంలో పెట్టేటప్పుడు పార్టీ సభ్యులు సమర్థవంతగా వ్యవహరించవలెనని, కడకు ప్రతివాణుల సుహృద్భావాన్ని అవగాహననుకూడా చూరగొన్నట్టుగా మన ప్రవర్తన ఉండాలని, శ్రీ నెహ్రూ తన సందేశంలో ఉద్ఘాటించారు. ఉమ్మడి సంప్రదింపుల ద్వారా ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ, క్రమశిక్షితమైన, సునిర్మితమైన సమైక్యమైన వర్గంగా పార్టీ వ్యవహరించాలని కూడా శ్రీ నెహ్రూ విజ్ఞప్తి చేశారు.

పార్టీ సభ్యులు అవలంబించే దృష్టి సమన్వయ సంయుతమైనదిగా ఉండవలెనని, భారత ప్రజలకు చేసిన వాగ్దానాలను నిలబెట్టుకోవాలనే ఆకాంక్ష ప్రబలంగా ఉండాలని నెహ్రూ తన సందేశంలో ఉద్బోధించారు.

పార్టీ సమావేశానికి శ్రీ మొరార్జీ దేశాయ్ అధ్యక్షత వహించారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సిన్హా, పార్టీ నాయకుడుగా శ్రీ నెహ్రూ పేరులను ప్రతిపాదించగా హాఫిజ్ మహమ్మద్ ఇబ్రహీం, బలపరిచారు

శ్రీ జగ్‌జీవన్ రాం, శ్రీ కె.సి. రెడ్డి

ప్రధానికి సంపూర్ణ స్వస్థత

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ప్రధాని నెహ్రూకు బ్లడ్ ప్రెషర్ నేడు కూడా నార్మల్‌గానే ఉన్నది. కర్నల్ ఆర్. డి. అయ్యర్, కర్నల్ ఎమ్.ఎస్. రావు డాక్టర్ ఎ.ఎల్. బేది ఆయనను పరీక్షించారు.

ఆయన ఉత్సాహంగా ఉండటమే కాక శీఘ్రగతిని బలం పుంజుకొంటున్నారు. నేటి ఉదయం ఆయన దిన పత్రికలను తిరగవేసినట్టు, కొన్ని అధికార పత్రాలను కూడా చూచినట్టు తెలుస్తున్నది. ఆయన నేడు కూడా విశ్రాంతి తీసుకొంటారు.

లండన్, ఏప్రిల్ 3

సింహళ రవాణా సంఘం వారు లేలాండ్ మోటార్స్ లిమిటెడ్ వారిని మరి 100 కామెట్ ఒక డెక్ బస్సులను రెండు అతల పాసులను చేసే వాటిని కోరింది. సింహళ రవాణా రోడ్డు వారు ఉపయోగించే యీ లేలాండ్ బస్సుల సంఖ్య దీనితో 1 800 లవుతుంది.

గాలంతో చేపలుపట్టే సరదా కలవారికై క్లబ్

హైదరాబాద్, ఏప్రిల్ 3

గాలంతో చేపలు పట్టటంలో ప్రజల ఆసక్తిని పెంపొందించే నిమిత్తం నగరంలో ఒక క్లబ్ ఏర్పాటైనది.

చేపలుపట్టే సరదా ఉన్నవారికి తగిన సదుపాయాలు కల్పించటం ఈ క్లబ్ స్థాపనలోని మరో ఉద్దేశ్యం

బహుస్వల్పమైన రుసుముతో ఈ క్లబ్ చేపల వేటకు అవసరమైన గాలాలవంటి పరికరాలను సభ్యులకు అందుబాటులో ఉంచుతుంది. ఈ విషయానికి సంబంధించిన పత్రికలు, గ్రంథాలు కూడా సభ్యులకు లభిస్తాయి. సభ్యుల నిమిత్తం ఉపన్యాసాలను ప్రదర్శనాత్మక శిక్షణనుకూడా ఏర్పాటు చేస్తారు.

ఈ క్లబ్ కార్యనిర్వాహక వర్గంలో మత్స్య పరిశ్రమశాఖ డైరెక్టర్ ఎస్. పి. అపియో అధ్యక్షుడుగాను అనాధ డిప్యూటీ డైరెక్టర్ కార్యదర్శిగాను ఉంటారు. వారిరువురు కాక మరి ఐదుగురు సభ్యులుంటారు.

సిరియాను కాపాడడానికి యత్నిస్తానని నాసర్ హామీ

దేశంలో అంతర్యుద్ధ పరిస్థితి ఏర్పడగల ప్రమాదం ఉన్నట్టు వార్తలు

సిరియా పరిస్థితి రానురాను మరింత విషమమవుతూ పరుగుతున్నట్టు వార్తలు తెలుపుతున్నవి

మధ్యాహ్నంలోగా ఆయుధ విసర్జన చేస్తే చేయండి లేదా విషమపరిణామాలను ఎదుర్కొనవలసి వస్తుందని, ఉత్తర సిరియాలోని నాసర్ అనుకూల వర్గానికి డమాస్కస్ సైనికాధిష్ఠాన వర్గం అల్టిమేటం ఇవ్వడంతో, సిరియా పరిస్థితి అంతర్యుద్ధోన్ముఖంగా వెళుతున్న సూచనలు కానవచ్చాయి.

ఇది ఇలాఉండగా సిరియన్ విమాన దళం అలెప్పో ప్రాంతంలో అగ్నివర్షం కురిపించినట్టు అలెప్పోరేడియో వార్తలను, లెబనాన్, ఇజ్రాయిల్ రేడియోలు ప్రసారం చేశారు.

డమాస్కస్ సైనికవర్గంవారి విమానాలు- ఉత్తరసిరియాలో తిరుగుబాటుదారులకు పట్టుగొమ్మలవంటి స్థావరాలపై బాంబులు కురిపించినట్టు ఇజ్రాయిల్ వార్తలు తెలుపుతున్నవి.

సిరియాకు ఎట్టిప్రమాదం సంభవించినా తన శాయశక్తులా రక్షించడానికి కృషిచేస్తానని ప్రెసిడెంట్ నాసర్ ప్రకటించేట్టు రైరోవార్తలు తెలుపుతున్నవి.

సిరియా సైనిక విప్లవనాయకులైన పదుగురు కర్నల్సు విమానంలో నేడు లెనీనాచేరినట్టు స్విస్ రాజకీయవాళ్ళు ప్రకటించింది.

తొలి వార్తలు

బీరట్, ఏప్రిల్ 3

గత వారంలో తిరుగుబాటు జరిపి తాము తొలగించిన సివిలియన్ ప్రభుత్వానికే సిరియా సైన్యం నిన్న తిరిగి అధికారాన్ని అప్పగించినట్టు ఇక్కటికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

గజీమ్ విల్ కుద్సీనే తిరిగి అధ్యక్షుడుగా నియమించారనీ ప్రతినిధుల సభ తిరిగి యథావిధిగా కార్యకలాపాలను కొనసాగిస్తున్నదనికూడా ఆ వార్తలు పేర్కొంటున్నవి.

సైనిక తిరుగుబాటు నాయకులు తమతో తాముగానే ప్రవాసంలోకి వెళతారు.

సైనికులందరు తమ బారక్సుకు తిరిగి వెళ్ళడానికి అంగీకరించారని, గత వారపు తిరుగుబాటుకు ప్రధాన సూత్రధారులైన ఏడుగురు కర్నల్స్ రాజీనామాచేసి తమంతట తామే ప్రవాసంలోకి వెడతారని కూడా తెలుస్తున్నది. తిరుగు బాటు ముఖ్య నాయకుడైన కర్నల్ అబ్దుల్ కరీమ్ నహీల్వీతో సహా వారు ఏడుగురు నేడు స్విట్జర్‌లాండ్ దేశానికి బయలుదేరి వెళ్ళమన్నారని కూడా ఆవార్తలు తెలుపుతున్నవి.

గత బుధవారంనాడు సైన్యం అధికారాన్ని హస్తగతం చేసుకోవటంతో ప్రారంభమైన సిరియా రాజకీయ సంక్షోభం అధ్యక్షుడు యల్. కుద్సీకి వివిధ సైనిక వర్గాల ప్రతినిధులకు మధ్య ఒప్పందం కుదరటంతో పరిష్కారమైనది.

సిరియా ఉత్తర మండలంలోని కొన్ని సైనికవర్గాలు ఈజిప్టులో పునర్విలీనం కావాలని తిరుగుబాటుతో విజృంభించటంతో ఆ చిక్కులోనుంచి బయటపడే మార్గం గోచరించక సైనిక హైకమాండ్ సివిలియన్ ప్రభుత్వాన్ని, పునరుద్ధరించినది

సిరియా సైన్య ప్రధాన సేనాధిపతి జనరల్ జహిరుద్దీన్ అధ్యక్షుడు ఎన్. కుద్సీని సైన్యాధిపతులను సమావేశపరచి ఈ నిర్ణయంచేశారు

ఎల్ కుద్సీ ఆయనతోపాటు ఈ సమావేశంలో పాల్గొన్న ముగ్గురు రాజకీయ నాయకులు కలిసి నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారు.

డెమాస్కస్ నుంచి వచ్చిన విమానాలు అలెప్పోరేడియో బాంబులు వేసి ధ్వంసం చేసినట్టు ఇస్తాంబుల్‌కు చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

డెమాస్కస్ ప్రభుత్వం అలెప్పో మీదికి సేనలను పంపిందనీ, సైన్యంలోని రెండు వర్గాల మధ్య సంఘర్షణలు జరుగుతున్నాయనీ ఈ వార్తలు తెలుపుతున్నాయి.

అయోమయ పరిస్థితి

సైన్యాలు తమకు అండగా ఉన్నాయని చెప్పుకొంటు డెమాస్కస్, అలెప్పోలలో వేర్వేరా రెండు సైనికాధికార మండలులు ఏర్పడట్టు రైరోకు చేరిన సమాచారం వల్ల తెలుస్తున్నది

సిరియా ఉత్తర ప్రాంతంలోని పట్టణాలలో నిన్నటి నుంచి జరుగుతున్న తీవ్ర సంఘర్షణలు ఇంకా అలాగే కొనసాగుతున్నాయనీ పరిస్థితి అయోమయంగా ఉన్నదనీ రైరోకు చేరిన వార్తలు తెలుపుతున్నవి.

టర్కీ సరిహద్దుకు సమీపంలోని ఒక సిరియాసైనికస్థావరంపైనఉన్న పతాకం నిన్ననే మూడుసార్లు మారినదట.

లండన్, ఏప్రిల్ 3

ఉత్తర సిరియాలోని తిరుగుబాటుదారుల కేంద్రమైనఅలెపోలో శాంతిభద్రతలు పునరుద్ధరించబడినట్టు డెమాస్కస్ రేడియో నేటిరాత్రి ప్రకటించింది. లండన్ రేడియో అరబిక్ ప్రసారంలో ఈ వార్త వినిపించింది.

గుంటూరు జిల్లారోడ్డు రవాణా సంస్థసిబ్బంది సమ్మె నోటీసు

హైదరాబాదు, ఏప్రిల్ 3

ఈ నెల 16 వ తేదీనుంచి సమ్మె ప్రారంభిస్తామని హెచ్చరిస్తూ గుంటూరు జిల్లారోడ్డు రవాణాసంస్థ సిబ్బందిసంఘ నిర్వహణాధికారులకు నోటీసు అందజేసింది.

ప్రిమోషన్లు ఇవ్వడంలోను రిటైర్‌మెంట్ సౌకర్యాలు కల్పించడంలోనూ లోగడ సర్వీసులను లెక్కించాలని వైకేటి ఇంక్రిమెంట్లు ఇవ్వాలని ఐ.ఎన్.టి. యు. సి యూనియన్ మ గుర్తించాలని వారు కోరుతున్నారు.

కిరపత్రం జప్తు

హైదరాబాదు, ఏప్రిల్ 3

శ్రీ మహేంద్ర కుమార్ బోస్ బెంగాలీలో రాసిరాసిన 'బాంగ్లర్ విప్లవాత్మ హిందూ స్వాతంత్ర్య' అనే కరపత్రం ప్రతులకు కంటిస్ జప్తు చేసినట్టూ అస్సాం ప్రభుత్వం చేసిన ప్రకటనను ఆంధ్రప్రదేశ్ గెజెటులో పునర్ముద్రిస్తారు.

వల్లగొండ, ఏప్రిలు 3

శ్రీ ఎల్.లక్ష్మయ్య ఇంటిలో జరిగిన వివాహ సందర్భంలో వధూవరులకు నూటవది రూపాయల విలువగల ప్రైజ్ బాండులను పెళ్లి కానుకగా యిచ్చే పద్ధతిని జిల్లా కలక్టరు మొట్టమొదటగా యిక్కడ అమలు పరచారు.

చిత్తూరునుంచి లోకసభకు శ్రీ బూర్గుల పోటీ?

హైదరాబాద్, ఏప్రిల్ 3

ఉత్తరప్రదేశ్ గవర్నర్ డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు ఈ నెలాఖరు వదవీ విరమణ చేయనున్నారు. ఆయన 5 సంవత్సరాలపాటు గవర్నర్ పదవిని నిర్వహించారు.

పదవీ విరమణ చేసి మాతృ పట్టణమైన హైదరాబాదుకు ఆయన తిరిగి వస్తారు.

1956లో గవర్నరుగా నియమింపబడక పూర్వం ఆయన పూర్వ హైదరాబాదు రాష్ట్రి ముఖ్యమంత్రిగా ఉన్నారు వదవీ విరమణ చేసిన అనంతరం రాష్ట్ర రాజకీయాలలో ప్రవేశించడమూ తిరిగి రాజకీయాలకు దూరంగా ఉండటమూ అని ఆయన ఇంకను నిశ్చయించుకోలేదని ఆయన నన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తున్నది. అయితే ఆయన ఇటీవల ప్రధాని నెహ్రూను కలుసుకొని ఆంధ్రప్రదేశ్ నుంచి లోకసభకు పోటీ చేసేందుకు అవకాశ మివ్వమని కోరినట్టు తెలుస్తున్నది.

హైదరాబాదు వదిలిన అనంతరం ఆయన ఏర్పాటుచేసిన చిత్తూరు లోకసభ నియోజకవర్గం నుంచి బరిలో పోటీ చేసేమాచారమున్నది. శ్రీ అనంతశయనం అయ్యంగార్ బిహార్ గవర్నర్‌గా నియమింపబడటంతో ఈ ఖాళీఏర్పడినది. ఈ విషయాన్ని అధికార పూర్వకంగా త్వరలోనే ప్రకటిస్తారు. (ఎ.ఎస్.ఎస్)

విజయవాడలో ప్రభుత్వ ఆస్పత్రికి నూతన భవనం

నిర్మాణం తక్షణమే ప్రారంభించుకోగలదని మంత్రి శివరామప్రసాద్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 3

రాష్ట్ర ప్రజారోగ్య శాఖ మంత్రి శ్రీ వై. శివరామప్రసాద్, నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, విజయవాడలో ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణం వెంటనే ప్రారంభం కాగలదని చెప్పారు.

ఆస్పత్రి నిర్మాణ స్థల సేకరణార్థం 11 లక్షల రూపాయల డబ్బును చెల్లించే అధికారం కృష్ణా జిల్లా కలెక్టర్‌కు ప్రభుత్వం ఇచ్చినట్టు కూడా ఆయన తెలిపారు. కలెక్టర్ ఈ మొత్తాన్ని నిన్నటిదినం ఆ స్థలం సొంతదారులకు చెల్లించారని కూడా తెలుస్తున్నది.

విజయవాడలో ప్రభుత్వ ఆస్పత్రి నూతన భవన నిర్మాణం పూర్తిఅయిన వెంటనే ప్రస్తుతం ఉన్న ఆస్పత్రి ప్రసూతి ఆస్పత్రిగా మార్చబడ గలదని కూడా అన్నారు.

నూతన లోకసభ సమావేశాల కార్యక్రమం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

మూడవ లోకసభ సమావేశం ఈ నెల 16 వ తేదీనుండి జూన్ 29 వ తేదీవరకు జరుగుతుందని లోకసభ సెక్రటేరియట్ వార్తలు తెలుపుతున్నాయి.

సభ్యులు ప్రమాణస్వీకారంచేసి పదవ్యక్తుని ఎన్నుకొనుటకు ఏప్రిల్ నెల 16 వ తేదీన లోకసభలో సభ్యులు సమావేశమవుతారు.

నూతనంగా ఎన్నికయిన 17 మంది సభ్యులతో ప్రమాణ స్వీకారంచేయటానికి రాజ్యసభ సమావేశం ఈ నెల 17 వ తేదీన జరుగుతుంది.

రెండు సభలను ఉద్దేశించి ఈ నెల 18 వ తేదీన సెంట్రల్ హాలులో అధ్యక్షుడు ప్రసంగించి సభలను ప్రారంభిస్తారు.

రాజ్యసభ సమావేశం మే నెల 11 వ తేదీతో పాయిదాపడి తిరిగి జూన్ నెలలో సమావేశం జరిగితే లోకసభ సమావేశం మాత్రం వరుసగా జరుగుతుంది.

లోకసభ తొలి సమావేశంతో 11 రోజులు అనధికార వ్యవహారాలకు ప్రత్యేకించ బడినవి.

చిత్తూరు లోకసభ స్థానానికి ఉప ఎన్నిక

శ్రీ అయ్యంగార్ గవర్నర్‌గా నియమింపబడిన కారణంగా

హైదరాబాదు, ఏప్రిల్ 3

శ్రీ అనంతశయనం అయ్యంగారు బీహార్ గవర్నర్‌గా నియమింపబడటంవల్ల చిత్తూరు లోకసభ నియోజకవర్గంలో ఉపఎన్నిక జరుగుతుంది.

శ్రీ అయ్యంగార్ ఇటీవల ఎన్నికలలో యిద్దరు ప్రత్యర్థులను ఓడించి ఈ నియోజకవర్గంనుంచి లోక్‌సభకు ఎన్నికయ్యారు.

మధ్యప్రదేశ్ ఆర్థిక మంత్రి ఎవరు?

శ్రీ మండ్లోయ్‌పై ప్రతిపక్ష సభ్యుల ప్రశ్నావర్షం

భోపాల్, ఏప్రిల్ 3

శ్రీ శాకత్‌మల్ జైన్‌కు ఆర్థికశాఖ అప్పగింత విషయమై ప్రతిపక్ష సభ్యులు కోరిన అనేక వివరణలతో నేడు మధ్యప్రదేశ్ శాసన సభలో ముఖ్యమంత్రి శ్రీ మండ్లోయ్ ప్రశ్నలవర్షాన్ని ఎదుర్కొనవలసి వచ్చింది

మధ్యప్రదేశ్ పైనాన్షియల్ కార్పొరేషన్‌కు సంబంధించిన ఆరవ నివేదికను ముఖ్యమంత్రి సభముందుంచిన వెంటనే జనసంఘ సభ్యుడు సుందర్‌లాల్ పట్వా ప్రశ్నల వర్షానికి ప్రారంభం చేశారు.

ఆర్థికమంత్రి హోదాలో శ్రీ శాకత్‌మల్ జైన్ ఈ నివేదికను సభముందుంచునట్లు సభ్యులకు అందజేయబడిన ఎజెండాలో పేర్కొనబడిందనీ సభాధ్యక్షుడు కూడా శ్రీ జైన్ పేరునే పిలవాలని శ్రీ పట్వా పేర్కొంటూ జైన్ ఎక్కడున్నారు! ఏమైనారు? కలవుమీద ఉన్నారా! అసలు ఢిల్లో ఉన్నారా! ఎటుబుజా పోయినారా! అని ప్రశ్నించాడు.

ఆర్థికశాఖను తీసుకొనుటకు జైన్ ఇష్టపడలేదనిపత్రికలలో ప్రకటించబడగా ఎజెండాలో వారిపేరు ఎందుకున్నదో వివరించాలని కూడా శ్రీ పట్వా డిమాండ్ చేశారు.

శ్రీ శాకత్‌మల్ జైన్ ఆర్థికశాఖను అంగీకరించలేదని పత్రికలలో ప్రచురించబడిన సమాచారం తనకేమీ అందలేదని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు.

వెంటనే ప్రతిపక్షాల నాయకులంతా పట్వాతో పరిభవిస్తూ ఈ విషయంలో వివరణను కోరారు.

శాకత్‌మల్ జైన్ ఆర్థికశాఖ మంత్రిత్వానికి నిరాకరించినట్లయితే ఆర్థిక శాఖామంత్రి ఎవరు అన్న విషయం ముఖ్యమంత్రి సమాధానంలో స్పష్టంగా లేదని పి. యస్. పి. నాయకుడు శ్రీ సి. పి. టి. వారన్నారు.

తగు సమాచారం దొరకదని ఈ విషయంలో ఏమి మాట్లాడటమైనా సమంజసంగా ఉండదేమోనని తాను భావిస్తున్నట్లుముఖ్యమంత్రి మండ్లోయ్ అన్నాడు

ఆర్థికశాఖామంత్రి ఎవరో తెల్పితెపితేనే తప్ప, ఈ విషయంలో సభా కార్యక్రమాన్ని కొనసాగించటానికి వీలులేదని సోషలిస్ట్ సభ్యుడు శ్రీ కుక్లా పేర్కొన్నారు.

ఇండిపెండెంటు సభ్యుడు రామేశ్వర్ అగ్నిహోత్రి శ్రీ జైన్‌ను సభకు పిలిపించాలని అన్నాడు.

సోషలిస్ట్ సభ్యుడు గులాబ్‌చంద్ టమోట్ మాట్లాడుతూ సభాసభ్యులకు సంబంధించినదని, ముఖ్యమంత్రి ఇంతకుపూర్వం, శాఖ్‌మల్ జైన్ ఆర్థికశాఖా నిర్వహణకు ఆమోదించారన్న అభిప్రాయాన్ని కలిగించి వారుఅందుకు అంగీకరించలేదని చెప్పబడే విషయం తనకు తెలియలేదని ఇవ్వడొక విరుద్ధమైన ప్రకటన చేశారని పేర్కొన్నాడు.

ఈ విషయంలో వాస్తవ సమాచారాన్ని స్వీకరించి లేదు ప్రకటన చేస్తానని ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు

శ్రీ జైన్‌కు ఆర్థికశాఖ యివ్వబడినవాడు ఉన్న పరిస్థితే యివ్వడూ ఉన్నదని కూడా ముఖ్యమంత్రి పేర్కొన్నారు. (పి. టి. ఐ)

పంచాంగం

బుధవారం

4-4-1962

శ్రీప్లవ సంవత్సర పాల్గుణ బహుళ అమావాస్య రాత్రి 1-15 వరకు ఉత్తరాషాఢ నక్షత్రం సాయంత్రం 6-1 వరకు వా. వర్జ్యం ఉదయం 8-45 వరకు, ఉపరి వర్జ్యం తెల్లవారు జామున 4-38 మొదలు 6-3 వరకూ.

వ్యాపారస్తులకు :- వెండి బంగారాలు తేజి, వస్త్రాలు, నూనె దినుసులు తేజి, పొగాకు, పసుపు తేజి, ధాన్యాలు, అపరాలు తేజి.

రైతులకు :- పశువులకు గాయములు తగులవచ్చు, పని ముట్లతో జాగ్రత్తగా ఉండాలి. పరిపాడ్డు తగులవచ్చు సూచనలున్నవి.

మంచివెడ్డలు :- దేవతా కార్యాలకు, నూతన వస్త్రాభరణాలు కొనుటకు, బంధుత్వాలకు, వృత్తి వ్యాపారాలకు, మంచిది. డబ్బులావాదేవీలకు, ఇతరులకు హామీలుండుటకు, నూతన పారంభములకు ప్రతికూలము.

అదృష్ట సంఖ్యలు:-8-5-0.

ఆంధ్ర భూమి

బుధవారం 4-4-1962

జాతీయ సమైక్యత: రచయితల పాత్ర

కేంద్ర సాహిత్య అకాడమీ మొన్నొక ఏకాహం ఏర్పాటు చేస్తూ, "జాతీయ సమైక్యతలో రచయిత వహించవలసిన పాత్ర" అనే అంశాన్ని కొమ్ములు తిరిగిన సాహిత్య వేత్తలచేత చర్చింప చేసి ది ప్రారంభోత్సవం చేసినవారు డాక్టర్ రాధాకృష్ణన్.

దేశంలో విచ్ఛిన్నకర శక్తులుగా విజృంభిస్తున్న కుల, మత సంకుచితత్వాల గురించి ప్రస్తావిస్తూ ఇండియాకు సాక్షాత్తూ కాబోయే రాష్ట్రపతి, కులం అన్నది సాంఘికంగా బలహీనతపడినా, రాజకీయంగా ఒక దుష్టశక్తిగా తయారైనదన్నారు. ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టడానికి పెద్ద పార్టీలు చెబుతూ, "నాడార్ నియోజకవర్గమైతే నాడార్ని, హరిజన నియోజకవర్గమైతే హరిజనుడిని కమ్మ నియోజకవర్గమైతే కమ్మ అభ్యర్థిని, నిలబెడుతున్నాము." అన్నారు.

విషయం కొత్తది గాదు; పాతదే. అందరికీ తెలిసినదే కులతత్వాన్ని ఎదుర్కొనడానికి రచయితలు నడుం బిగించాలని డాక్టర్ రాధాకృష్ణన్ ఉద్బోధించారు. సమంజసంగానే ఉంది. సలుగురితో పాటూ నారాయణా అన్నట్లు. కిరిలమవుతున్న జాతీయసమైక్యతను నిలబెట్టడానికి రచయిత కూడా ఒక చెయ్యి వెయ్యవలసిఉంది

సాంఘిక, రాజకీయ రంగాలలో కులతత్వాన్ని గురించి ఉపరాష్ట్రపతి ప్రస్తావించారు గాని, విద్యా, సాహిత్యరంగాల సంగతేమిటి? సమస్త కల్మషాలకూ, కులమత తత్వాలకూ దూరంగా ఉండవలసిన ఆ రెండు రంగాల్లూ నేడు దోషభూయిష్ఠంగా ఉన్నప్పుడు, జాతిని ప్రభావితం చేసే రచయితలు ఎక్కడి నుండి ఉద్భవిస్తారు? నేటి రచయిత మనస్సే ఆనారోగ్యంగా, ద్వేషపూరితంగా ఉంది. ముందు అతడి మానసికారోగ్యం బాగుపడాలి

కవి, రచయిత- అనబడే వ్యక్తి, ఆకాశం నుండి ఊడిపడడు. సమకాలీన సమాజం నుండే ఉద్భవిస్తాడు. సమాజంలోని దౌర్బల్యాల నుండి కల్మషాల నుండి తప్పించుకుని రచయితసమాజానికి మార్గదర్శి, ప్రబోధకుడు కావాలి. ఆదర్శం బాగానే ఉందిగాని వాస్తవికతలో ఎన్నో అవరోధాలు. నేటి సమాజంలో మూల వేళ్లే విషపూరితా లయినప్పుడు దాని ప్రభావం అన్ని తరంగాల మీదా ప్రసరిస్తుంది.

స్వాతంత్ర్యం రానంతవరకూ కవులూ రచయితల సంగతి ఎవరూ పట్టించుకోలేదు అందువల్ల సాహితీ రంగం దాని మానాన అది బతికి ఓపినంత వరకూ జాతివికాసానికి తోడ్పడింది స్వాతంత్ర్యం వచ్చాక, కాంగ్రెస్ పెత్తందారుల దృష్టి సాహిత్య రంగంపై ప్రసరించింది చిక్కులన్నీ అక్కడితో ప్రారంభమయాయి రాజకీయాలనే కాక సాహిత్యాన్ని కూడా ఉద్ధరించాలనే ఉత్కంఠత కొందరు పాలకవర్గం వారికి బయలుదేరడంలో, సాహిత్యంలో రాజకీయాలు, రాజకీయాలలో సాహిత్యం- యిలా పటం అటుక్కు పోయింది.

అకాడమీలనీ పరిషత్తులనీ, ప్రభుత్వం ఏవేవో సాపించి. రచయితలకు తృణమో పణమో యిస్తూందేసరికి, రాజపోషణ కోసం రచయితలలో అలజడి ప్రారంభమై, సిపార్సులు ముఠాలు కులతత్వాలు అన్నీ ప్రవేశించాయి. దర్జా, జానకుడూ, సమాజానికి గురువూ కావలసిన రచయిత మంత్రిగారి ప్రాపకం కోసం, అకాడమీ, సభ్యత్వం కోసం, చిన్న బహుమతి కోసం దేబిరించడం మొదలు పెట్టాడు పదవులలో ఉన్న ఆధునిక సహూపులు తమ కులం వారిని తమను ఆశ్రయించిన వారిని చేరదీశారు

అంతటితో పాలకవర్గం ఆగలేదు ఆలిండియా రేడియోలో కవిసమ్మేళనం జరిగితే అందులో పెనుకబడిన వారికి మహిళలకు, హరిజనులకు, ప్రాతినిధ్యం ఉండాలనేపాలసీని అవలంబించారు. రాష్ట్రప్రభుత్వ సమాచారశాఖ వారిది కూడా అదే విధానం. సాహిత్య అకాడమీ బహుమతులు నిర్ణయించడానికి కమిటీలు. ఆ కమిటీలలో సభ్యత్వానికి ఆశ్రయింపులు; కులతత్వాలు;యితర ప్రలోభాలు సాహిత్యరంగాన్ని చిందరవందర చేసిన పాలకవర్గం, యిప్పుడు జాతీయ సమైక్యతకోసం కృషిచేయమని రచయితలను ఉద్బోధించడం కొంచెం విడ్డూరంగా నే ఉంటుంది ఇందులో వ్యక్తుల ప్రస్తావన లేదు.

జాతీయ సమైక్యత కోసం రచయితలు కృషి చేయాలంటే ముందుగా రచయిత "ముకుడు" కావాలి అంతేగాని, సిఫారసు ప్రాపకం కోసం, పదవుల కోసం, కులతత్వాలకు అతీతుడు కావాలి. ఆదర్శం అనేది ఒక జీవితకాలం అధికారంలో ఉండే సర్వజ్ఞులయిన మంత్రిగారి అనుగ్రహంకోసం అహర్నిశలూ పాటుపడి, వారిని రంజింపచేసి నలుగురు రాళ్లు సంపాదించుకోవడమే తమ జీవిత ధ్యేయమనుకునే మరుగుజ్జు కవులు సమాజానికి మార్గదర్శకులూ కాలేరు, జాతీయ సమైక్యతనూ పెంపొందించలేరు. అటువంటి వారిని వందమందిని కూడగట్టి వారిచేత అరిపించినా, వారి ప్రబోధ సాహిత్యం పూటా రూపాయిపలే చప్పుడు చెస్తుంది గాని. ప్రజల్ని ఉత్తేజితుల్ని చెయ్యదు

అయితే- జాతివికాసానికి తోడ్పడి ఉత్తమ మానవత్వపు విలువలను పెంపొందించే రచయితలు లేకపోలేదు వారు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తూనే ఉన్నారు. కాని సాహిత్య సెమినార్లలోనూ, మంత్రుల దర్బారులలోనూ వెతికితే వాళ్లు కానరారు.

హైదరాబాదు ఏప్రిల్ 3

హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం ఈ నెల 6వ తేది సాయంత్రం 3 గంటలకు జరుగుతుంది.

విజయవాడలో క్రైస్తవ మహాసభలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 8

ఆంధ్ర క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఆయిదురోజులుగా ఇక్కడ జరిగిన ఆరవ అఖిలాంధ్రక్రైస్తవ మహాసభలు గత ఆదివారంనాడు సమాప్తమైనాయి.

యువతీయువకులు వెనుకబడ్డ దేశాలలో ముఖ్యంగా ఆసియా, ఆఫ్రికా దేశాలలో సంఘసేవ చేయవలసిందిగా అమెరికా నుంచి వచ్చిన డాక్టర్ జాన్ పియర్స్, డాక్టర్ పాల్ పియర్స్, డాక్టర్ పాల్ రీస్ ఉద్బోధించారు.

డాక్టర్ పియర్స్ భారతదేశం రక్షణ విధానాన్ని ప్రస్తావిస్తూ రెడును తొలగించడమే దీటుగా పెట్టిన కొత్త నిర్వచనాన్ని ప్రశంసించి ఈ మహాసభలు కూడా వెనుకబడ్డతనం అజ్ఞానం పట్ల ఆదే వైఖరి అవలంబించిన పక్షంలో తాను సంతసిస్తానని తెలియ చేశారు.

జాన్పిస్ట్ మిషనరీకి చెందిన రెవరెండ్ హెల్లెల్ బాగ్స్ సూచనలు అనుసరించి ఈ సభలు జరుగుతున్నాయి. ప్రథమ మహాసభ 1933వ సంవత్సరంలో విజయవాడలో జరిగింది. రెండవ మహాసభ 1935 లోను, మూడవది 1937 లోను జరిగాయి

ఆతరువాత ఇరవై సంవత్సరాలు ప్రపంచ యుద్ధం మూలంగా మహాసభలు జరుగలేదు. తిరిగి 1957 నుంచి సభలను జరుపుతున్నారు.

గుంటూరుకు చెందిన రెవరెండ్ కె. కృపాదానం, కష్ణాజిల్లా బిషప్ రెవరెండ్ ఆనందరావు సామ్యూల్ ప్రభృతులు సభలో ఉపన్యసించారు.

వాల్గనవాటి సమావేశానికి ముప్పై వేల మంది హాజరైనారు.

ప్రపంచ ప్రఖ్యాత బాక్సర్ పారెట్ మరణం

న్యూయార్క్, ఏప్రిల్ 8

ప్రపంచ వెల్టర్ వెయిట్ టైటిల్ పోటీలో ఇక్కడ మార్చి 24వ తేదీనాడు గాయపడిన క్యూబన్ బాక్సర్ బెన్నీ పారెట్ ఈ రోజు ఉదయం మరణించినట్టు ఇక్కడికి అందిన సమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

పశ్చిమ ఇరియన్ విముక్తికి నాయకుల సన్నాహాలు

సింగపూర్, ఏప్రిల్ 8

పశ్చిమ ఇరియన్ విముక్తికై నియమించబడిన సేనానులు నేడు ఇండోనీషియా సర్వసేనాని జనరల్ నసుటయాన్ అధ్యక్షతన సమావేశమై విముక్తి చర్యల సందర్భంగా పశ్చిమ ఇరియన్ సరిహద్దు ప్రాంతాలలో ఆర్థిక సమస్యల గురించి చర్చలు జరిపినట్లు జకార్తా రేడియో నేడు ప్రకటించింది.

ఆర్థిక మంత్రితో సహా అరుగురు మంత్రులు ఈ సమావేశానికి హాజరైనారు.

పశ్చిమ ఇరియన్ విముక్తికి తీసికట్టగు చర్యల గురించి చర్చించడానికి జాతీయ సలహా సంఘం జకార్తాలో సమావేశం జరుపుతున్నది. ఇండోనీషియా అధ్యక్షుడు డాక్టర్ సుకర్నో సమావేశంలో పాల్గొన్నట్లు రేడియో ప్రకటించింది.

కంటోన్మెంటు పబ్లిక్‌గార్డెన్స్‌లో సికిందరాబాదు క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ వారు రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ సంజీవరెడ్డి, మంత్రులు శ్రీ బ్రహ్మానందరెడ్డి డాక్టరు యమ్ యస్. లక్ష్మీ నర్సయ్య శ్రీ బి వి. గురుమూర్తి, శ్రీ వి వెంకట్రామయ్య గార్లకు సన్మానం జరిపినప్పటి దృశ్యం.

రాష్ట్రంలో కొబ్బరి తోటల అభివృద్ధికి అవకాశాలు

హైదరాబాదు, ఏప్రిల్ 8

ఆంధ్రప్రదేశ్‌లో సాలీనా సుమారు ఇరవై కోట్ల కొబ్బరికాయలు పండుతున్నప్పటికీ, అందులో చాలా కొద్ది భాగాన్ని మాత్రమే కొబ్బరగానూ, కొబ్బరినూనెగాను తయారు చేస్తున్నారు. ఎనిమిది లక్షల కాయలను కొబ్బరగాను, నాలుగు లక్షలను కొబ్బరినూనెకు గాను వినియోగిస్తున్నారు.

మిగిలిన కాయలలో 98.4 శాతం వాటిని అమ్ముపంటారు.

రాష్ట్రంలో కొబ్బరిపంట గురించి ఆర్థిక, గణాంక శాఖ జరిపిన సర్వే ఫలితంగా పైవిషయాలు వెల్లడైనాయి భారత కేంద్ర కొబ్బరి, పోకపరిశ్రమల సంఘం ఆధ్వర్యంలో ఈ సర్వే కార్యక్రమాలను నిర్వహించారు.

ఈ సర్వేకార్యక్రమం ఆరు తాలుకాలకు పరిమితమైంది. ఇచ్ఛాపురం సోంపేట (శ్రీకాకుళం జిల్లా) అమలాపురం. తాళ్లోలు, కొత్తపేట (తూర్పు గోదావరి), నరసాపురం (పశ్చిమ గోదావరి) తాలూకాలలో రాష్ట్రం మొత్తం పంటలో దాదాపు 69 శాతం ఉత్పత్తి అవుతుంది.

నీటిపారుదల సౌకర్యం ఉన్న ప్రదేశాలలో పెరిగే కొబ్బరి చెట్లకు వ్యాధి సోకి, పురుగు పట్టి అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు సర్వేద్వారా తెలుస్తున్నది.

రాష్ట్రంలో కొబ్బరి చెట్లను చిన్న చిన్న కమతాలలో పెంచుతున్నట్లు సర్వే మూలంగా తెలిసింది. ఎనభై శాతం కమతాలు సగ ఎకరాకు తక్కువ విస్తీర్ణతల భూములు, 18 శాతం రెండు ఎకరాలకు తక్కువగాను 4 శాతం ముతారాలకు తకువగాను తక్కినది మూడెకరాలకు పైబడిన భూములలోను పెంచుతున్నారు

నూటికి డెంబై పాళ్ళు పామాయిలు పొదుగాటి చెట్లనే పెంచుతారు. పొట్టి జాతి చెట్లు 10 శాతం కంటే ఎక్కువ లేవు

కొబ్బరి చెట్లకు అధికంగా ఎరువు వేయాలన్న సంగతి తెలిపి ఉండి కూడా రైతులు 80 శాతం చెట్లకు మాత్రం ఎరువు వేస్తున్నారు. ఎరువు వేసిన చెట్ల ఫలసాయం ఎరువువేయని చెట్లకంటె అధికంగా ఉంటుంది.

ఇచ్ఛాపురం, సోంపేట తాలూకాలలో ఇసుక నేలలలో కొబ్బరి చెట్లు పెంచుతారు. తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలలో కొబ్బరి చెట్లకు నీటి పారుదల సౌకర్యం ఉంది

కొబ్బరిచెట్లు నుంచి సంవత్సరానికి ఆయిదు మొదలు పన్నెండు సార్లు ఫలసాయం లభిస్తుంది. అమలాపురం రాజోలు, కొత్తపేట నరసాపురం జెల్లా తాలూకాలలో గత సంవత్సరం పదకొండు పన్నెండు సార్లు కాయలు కోశారు. ఇచ్ఛాపురం సోంపేట తాలూకాలలో అయిదు సార్లు మాత్రం ఫలసాయం లభించింది.

సర్వే జరిపిన ప్రాంతంలో సగటున చెట్టుకు 48 కాయలు కాశాయి. కొత్తపేట తాలూకాలో చెట్టుకు 89.4 కాయలు సోంపేట తాలూకాలో చెట్టుకు 66 2 కాయలు కాశాయి.

పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం తాలూకా కలగంపూడి గ్రామంలో ఒక చెట్టు అత్యధిక పంట యిచ్చింది. దానికి 229 కొబ్బరికాయలు కాశాయి. ఆ చెట్టు వయస్సు 28 ఏళ్ళు గత సంవత్సరం ఆచెట్టునుంచి పదిసార్లు కాయలు కోశారు. ఒక పర్యాయం 51 కాయలను ఒకేసారి కోశారు. ఎకరానికి సగటున 2,360 కొబ్బరికాయలు పండుతాయి.

పోటీ పరిశ్రమ

ఆర్థిక గణాంక శాఖ రాష్ట్రంలో వక్కల పంటపై మరొక సర్వే జరిపింది. సంవత్సరానికి 19 వేల మణుగుల పోకలు పండుతున్నాయి. ఈ పంటలో 22 శాతం ఇంటి వాడకానికి అట్టిపెట్టుగాని 77.5 శాతాన్ని అమ్ముతారు తక్కిన దానిని పూజా పునస్కారాలకు వినియోగిస్తారు.

రాష్ట్రంలో వక్కలు ప్రధానంగా హిందూపురం, మడకశిర, రాయదుర్గం, పెనుకొండ (అనంతపురం జిల్లా), అమలాపురం (తూర్పు గోదావరి), ఇచ్ఛాపురం (శ్రీకాకుళం) తాలూకాలలో పండుతాయి.

యార్కుక్ నది అభివృద్ధి

వింటర్ ఏప్రిల్ 8

జోర్డన్ నది ఉపనదులలో పెద్దదైన యార్కుక్ ఒప్పందంపై ఓకోట్లోపాసుల వర్గంలో అనకట్ట నిర్మించి విద్యుత్ శక్తి నిర్మించే ప్రణాళికను గూర్చి సిరియా బోర్డులు సంయుక్త సంఘం వారు అమ్మాన్ లో చర్చలు జరిపారు. యార్కుక్ ఒప్పందాలపై యీ రెండు దేశాలు 1955లోనే సంతకాలు చేశాయి. కాని 1957 నుండే ఆ సంఘం సరిగా పని చేయ్యలేదు. ఇజ్రయేల్ జోర్డాన్ నదీ జలాలను టిబేరియాస్ సరస్సు నుంచి మళ్ళించి నెగెవ్ యెడారికి నీటి పారుదల సౌకర్యం కలగ చెయ్యాలని ప్రణాళిక వేసి పనులు మొదలు పెట్టి పనులు పూర్తి చేసి యార్కుక్ ప్రవాహం గోర్డానుకు చాలా ముఖ్యమైందిగా తయారైంది

జనవాణి

హరిజన హాస్టలులో అన్యాయాలు

అయ్యా !

లాలాగూడా సుల్తానాబాదు గేటువద్ద యున్న హరిజన హాస్టలు నడుపుచున్న పెద్ద మనిషియగు శ్రీ కాశీనాథంగారు మాజీ మున్సిపల్ కౌన్సిలరు) 30 మంది విద్యార్థులకు ఒక పూటకు 4 5 తేన్ల బియ్యమును పావుశేరు పప్పు పప్పుకు సరిపోయే వస్తువులు ఇచ్చుచున్నారు. ఈ విధముగా ఈ హరిజన విద్యార్థులకు వారు ఇచ్చుచున్నారు. వారు ఇచ్చే అన్నము మిరియు పప్పు పిల్లు 10 సంవత్సరముల అబ్బాయిలకు కూడ సరిపోక అడిగితే వారిపై కడు వంటనే తీర్చుకుంటున్నారు.

ఆ పూట అన్నము కూడ మాని వేయడం ఎందుకు మీరు ఈ విధముగా చేయుచున్నారు అని పిల్లలు అడిగితే వారి యొక్క స్కూలుకు పోయి వార్నింగులు ఇప్పించుచున్నారు.

ప్రస్తుతము హరిజన హాస్టలులో

1 ఆయొక్క హాస్టల్ లోవిద్యార్థులకు పిళ్ళు త్రాగే పాత్రలు సరిపోయేటన్ని లేవు.

2. రాత్రియందు హాస్టలులో చదువుటకు దీపాలు లేవు.

3 ప్రతియొక్క విద్యార్థికి వగలు రెండు గంటల వరకు పమి తినుపదార్థములు దొరకవు మరియు 26-3-62న స్కూలు పైనలు పరీక్ష వ్రాసే విద్యార్థులకు సాయంత్రము వరకు భోజనము లేదు.

నీళ్ళు తెచ్చుట పాత్రలు తోముట అన్ని పనులు హాస్టలు విద్యార్థులే చేయవలెను.

విద్యార్థులకు ఇన్ని కష్టములున్న హాస్టలుపైన చాలా అప్పులుయున్నవి. ఈ అప్పు తీర్చుటకు స్వయముగా చందాలు చేయుచున్నాను. మరియు కొంత డబ్బు నాయొక్క జేబునుండి పెట్టుచున్నాను. మరియు ప్రభుత్వము ఇచ్చేగ్రాంటు సరిపోవడము లేదు. అని అంటుయున్నాడు. తావునతల్లిదండ్రులు దూరముగా యున్న విద్యార్థులను కష్ట పెట్టడము ఉచితము కాదు అని ఎన్ని సార్లు ప్రత్యక్షముగా చెప్పిన రేపటి నుండి తప్పక పదుపాయములు చేయగలను అని చెప్పి అదే విధముగ చేయుచున్నారు. ఇట్టి బాధ విద్యార్థుల యొక్క కష్టములను ప్రభుత్వము వారు దూరము చేయగలరని నాయొక్క ప్రార్థన.

ఇట్లు

ఎం. పోచయ్య

లాలాగూడ తుకారాం గేటు

ప్రాచ్య భాషా బోధకుల వేతనాలు

అయ్యా!

ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు అనుబంధము లయిన ప్రయివేటు అర్ట్సు కాలేజీలలో పనిచేయు ప్రాచ్యభాషా బోధకులకు పండితులకు. ఆ కాలేజీలలో పనిచేయు ప్రథమ గ్రేడు అసిస్టెంట్ లెక్చెరర్లతో పాటుగ సమాన గ్రాంటు మాత్రమేగాక, యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్స్ సిఫార్సు ప్రకారం సమానమైన వేతనములు గూడ ఇవ్వబడుచున్నవి

కాని. గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీలలో పనిచేయు ప్రాచ్యభాషా బోధకులగు పండితులు మాత్రము ప్రథమ గ్రేడు అసిస్టెంట్ లెక్చెరర్లతో సమముగా పని చేయుచున్నను, ద్వితీయ గ్రేడు అసిస్టెంట్ లెక్చరర్లుగా పేర్కొనబడుటయే గాక, వేతనములు సయితము తక్కువ పొందుచున్నారు యు. జి. సి. ప్రణాళికలో ద్వితీయ గ్రేడుఅసిస్టెంట్ లెక్చెరర్లు" అనువర్గము లేనేలేదు. పని ఒక్కటే అయినను గ్రేడులలో ప్రథమా, ద్వితీయ అనే భేదములవలన మాత్రము దేశభాషలు బోధించు పండితులు తమ వేతనములలో తీరని నష్టము పొందవలసి వచ్చుచున్నది.

ఈ విషయమున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు మేము పలుమారులు విన్నవించియున్నాము. కాని ఇంతవరకు ఈ విషయమునుగూర్చి ప్రభుత్వము వారు నిర్ణయము చేయలేదు

కావున తక్షణ ప్రయివేటు అనుబంధకళాశాలలలో పండితులకు ఇచ్చుచున్నట్లుగానే గవర్నమెంట్ ఆర్ట్సు కాలేజీలలో పనిచేయు ప్రాచ్య భాషా బోధకులకు కనీసము అలుకలకు గూడ గ్రేడు అసిస్టెంటు లెక్చరర్లు ప్రతీక్షితి కలుగజేసి యు.జి.సి. వేతనములు వెంటనే అనుబంధ కళాశాల భోధకులగు పండితులకు వర్తింపజేయు కార్యము కలుగజేయవలసినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు విన్నవించుచున్నాము.

బి. యోగానందమూర్తి

విజయవాడ ప్రధానకార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ విద్యా పరిషత్

తాలూకా కేంద్రంగా పెద్దపల్లి

అయ్యా!

కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లి ఒక గొప్ప వ్యాపార కేంద్రం. పరులు రైతులు, పొరుగున ఉన్న నిజామాబాద్ నాందేడ్ లు కూడా ఉన్నారు. పెద్దపల్లిని "టౌన్" అని పిలిస్తే సమంజసంగా ఉంటుంది. ప్రధానమైన ప్రభుత్వ కార్యాలయాలు కూడా అక్కడే ఉన్నాయి. జనాభా కూడా బస్తీలలో పలెలే ఉన్నది.

పెద్దపల్లి తాలూకా కేంద్రమయిన సుల్తానాబాదు కరీంనగర్ - పెద్దపల్లి రోడ్డులో ఉన్నది కరీంనగర్‌కు 14 మైళ్ళ దూరంలో ఉన్నది. తాలూకా కేంద్రమయినప్పటికీ - సుల్తానాబాద్ అభివృద్ధి చందుతున్నది కాదు జనాభా కూడా ఎరువేల లోపుగానే ఉంటుంది. సుల్తానాబాద్‌లో గృహవసతి మృగ్యం అన్నట్లే ఇక్కడ ఇబ్బందులు కన్నా గాని ఇళ్ళు ఎక్కడని పరిస్థితి అక్కడి సిబ్బంది ఎదుర్కొంటున్నారు సుల్తానాబాద్‌లో గృహవసతి పెద్దపల్లిలో ఉన్నది. సుల్తానాబాద్ సబ్ జైలు రవాణా సౌకర్యాలు పెద్దపల్లిలో ఉన్నాయి. సుల్తానాబాద్, బస్సు రూటులో మధ్యాంతరంగా ఉన్నది. అక్కడ బస్సు ఎక్కాలంటే పునర్జన్మ ఎత్తినట్టే!

అందువల్ల సుల్తానాబాద్ నుంచి తాలూకా కేంద్రాన్ని పెద్దపల్లికి మార్చి, ఈనాడు ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలను ప్రభుత్వం బాపుతుందని విశ్వసిస్తున్నారు. ఇట్లు:

కామారెడ్డి, హెచ్. టి.

సంస్థకు అశుభం

అయ్యా!

శ్రీరిలం సంజీవరెడ్డి గారు పార్టీ నాయకులుగా ఎన్నుకొన్న తర్వాత రాష్ట్రములో పెద్దలు పిన్నలు విమర్శలు జరుపుతూవచ్చారు. ప్రస్తుత ఎన్నికలలో కూడా టికెట్లు ఇవ్వటంలో పక్షపాతం వల్ల కొంత సంస్థకు తీరనినష్టం కలిగింది. నష్టాన్ని తీరుస్తారని రాష్ట్రం మంత్రివర్గమే యుండెను. కాని వారు ముఖ్యమంత్రి పీఠాన్నలంకరించిన తర్వాత తన వర్గీయులనుచాలాసంఖ్యలో తీసుకొనుటం వల్ల సామాన్య జనులలో ఒక కదలిక వచ్చినట్లు ఆయా గ్రామాలలో తెల్పితెలియని పని రాజకీయవాదులు మావర్గం వాడు వచ్చాడు. ఎన్నికలలో వోట్లు వేయటం జరుగలేదని "రెడ్డి" వర్గస్తుడే దేశాన్ని నడుపుటకు సమర్థుడని విర్రవీగుచు పీఠ ప్రజాన్నాన్ని నిందించుచున్నారు. ఇది చాల ముఖ్య విషయం. ఒకసారి సామాన్య గ్రామ ప్రజలలో, ఈ మాటయే మెదడుకు అంటితే ఇక దాన్ని నిర్మూలించటానికి, శ్రీ సంజీవ రెడ్డి గారు, రెండవసారి అఖిల భారత కాంగ్రెసు అధ్యక్ష పదవిఅలంకరించినా ఈ సమస్య నిర్మూలించదు! ఇప్పుడు అగ్గి మిణుకు రగులుచునే యున్నది. ఢిల్లీ అధిష్ఠానవర్గం మాత్రం నిష్పాక్షికంగా రాష్ట్రాన్ని నడపగలరనే భావించి మాతృ సంస్థ అధ్యక్ష పదవిని వతలించి మళ్లీ వెనక్కుతోలారు.

నామనది ఒక్కటి శ్రీ వారితో వారు సాధ్యమైనంత వరకు ఈ నిష్పక్షపాత దృక్పథ ప్రయత్నం చేయాలి. లేనిచో 1958-1959 లో పంజాబ్‌లో వర్గ కుల తత్వాలవైన ఎన్నో మర్షణలు జరిగినది అందరికీ విదితమే. ఆ పరిస్థితి ఆంధ్రలో విసెరేనా? వారి పరిపాలన దక్షతా మట్టిలో కలిసినట్లే.

దేవగనిక భోగయ్య

యూరప్ అంతటిలోకి పెద్ద విద్యా సంస్థగా మాస్కో విశ్వ విద్యాలయం

మాస్కో, ఏప్రిల్ 8

మాస్కో విశ్వవిద్యాలయం, దాని రెండవ దశ నిర్మాణం పూర్తికాగానే యూరప్ అంతటిలోకి పెద్ద విద్యా సంస్థఅవుతుంది. ఈరెండవదశ నిర్మాణానికి పథకాలు తయారవుతున్నాయి.

రెండవ దశలో నిర్మించబడే రెండు పెద్ద భవనాలలో భాషాశాస్త్రం. చరిత్ర ఆర్థికశాస్త్రం, న్యాయశాస్త్రం, తత్వశాస్త్రం, జర్నలిజం విభాగాలుంటాయి. ఈ శాఖలిప్పుడు 500 సంవత్సరాల చరిత్రం కలిగిన పాత విశ్వ విద్యాలయ భవనంలో వున్నాయి శాస్త్ర విజ్ఞాన గ్రంథాలయానికై ప్రత్యేకంగా ఒక భవనం నిర్మించబడుతుంది. ఇది ప్రపంచ మంతటిలోకి పెద్దదైన విశ్వ విద్యాలయ గ్రంథాలయ మవుతుంది. అందులో 110 లక్షల గ్రంథాలుంటాయి. (టాస్)

అదాలా, షోంబేచర్చలలో విదేశీ జోక్యం

నివారించ వలసిందిగా ఆఫ్రికా రాజ్యాధినేతలకు కింబా విజ్ఞప్తి

ఎలిజబెత్‌విల్, ఏప్రిల్ 8

ప్రస్తుతం లియోపాల్డ్‌విల్‌లో జరుగుతున్న అదాలా, షోంబే చర్చలలో విదేశీ జోక్యాన్ని నివారించ వలసిందిగా అని ఆఫ్రికా దేశాల ప్రభుత్వాధినేతలకు కటాంగా విదేశాంగ మంత్రి ఎవరెస్ట్ కింబా విజ్ఞప్తి చేశారు.

షోంబే ఇర్కుడి లేని సమయంలో కటాంగా ప్రభుత్వ నాయకుడుగా వ్యవహరించే కింబా అదాలా, షోంబే లిరుపురు బయటివారి ప్రమేయం లేకుండా తమకు కావుగా కాంగో సమస్యకు పరిష్కారాన్ని కనుగొనటం ఆఫ్రికన్ ప్రజలకు శ్రేయస్కరమని కూడా అన్నారు.

తిరిగి పంచాయితీ ఎన్నికలు అసాధ్యం

పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ ప్రకటన

ఢాకా, ఏప్రిల్ 3

ఇప్పుడిక అసాధ్యమని తాను భావిస్తున్న కారణంగా పాకిస్తాన్‌లో పంచాయితీలకు కొత్తగా ఎన్నికలు జరిపే అవకాశం లేదని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నిన్న ఇక్కడ ప్రకటించారు

వస్తుత సమస్యలపై స్థానిక న్యాయవాదులు పారిశ్రామిక వేత్తలతో చర్చలు జరుపుతూ నూతన రాజ్యాంగం ప్రకారం "అవాంఛనీయమైన లేక అనర్హుడైన వ్యక్తి" పాకిస్తాన్ అధ్యక్షుడయ్యేందుకు వీలుమాత్రం అస్కారం లేదని ఆయన అన్నారు.

భవిష్యత్తులో జరిగే ఎన్నికలలో పోటీగా చేసే సిద్ధాంతవర్గాలుగా రూపొందనున్నట్టు తెలియని కారణంగా రెండు సంవత్సరాల క్రితం పంచాయితీలకు ఎన్నికలు జరిగినప్పుడు ప్రజలు పాటికంతగా ప్రాధాన్యత ఇవ్వలేదనీ అందుచేత పంచాయితీ ఎన్నికలు తిరిగి జరపవలసిందని ఒక పారిశ్రామికవేత్త సూచించగా అయూబ్‌ఖాన్ పైవిధంగా అన్నారు.

వాస్తవికాంశాలు ఈ సూచనకు ప్రాతిపదిక కావని ఆయన అన్నారు.

పంచాయితీలకు ఎన్నికైనవారికి ఈ మధ్య కాలంలో తగిన పద్ధతిలో స్వల్పకాలిక శిక్షణ ఇవ్వటం జరిగిందనీ వారు అనుభవాన్ని పొందారనీ జయూబ్‌ఖాన్ వివరించారు. వారిని తొలగించి కొత్త ఎన్నికలు జరపటంవల్ల జరిగిన కృషివృథా కావటమేకాక ఎంతో ధనాన్ని తిరిగి వెచ్చించవలసి ఉంటుందని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ నాలుగవ సర్వోదయ సమ్మేళనం

ఈ నెల 26 27 28 తేదీలలో విజయవాడలో జరపాలని నిర్ణయం

విజయవాడ, ఏప్రిల్ 3

ఆంధ్రప్రదేశ్ నాల్గవ, సర్వోదయ సమ్మేళనం, ఆహ్వాన సంఘ, అధ్యక్షులు శ్రీ సాధు సుబ్రహ్మణ్యంగారు ఈక్రింది ప్రకటన చేశారు:

"ఆంధ్రప్రదేశ్ నాల్గవ, సర్వోదయ సమ్మేళనం, ఈ నెల ఏప్రియల్ 26 27. 28 తేదీలలో విజయవాడలో జరుపుటకు నిర్ణయం జరిగినది.

"ఈ సమ్మేళనం 'గాంధీ స్మారక నిధి' అధ్యక్షులైన శ్రీ ఆర్. ఆర్. దివాకర్ గారు ప్రారంభిస్తారు. ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుండి, నిర్మాణ కార్యక్రమంగాలలో పనిచేస్తున్న సర్వోదయ, ఖాదీ, మద్యనిషేధ, కార్యకర్తలందరు పాల్గొంటారు.

"ఈ సందర్భములో ఖాదీ గ్రామ పరిశ్రమ ప్రదర్శనం కూడా ఏర్పాటు చేస్తారు ఈ ప్రదర్శనం ఏప్రియల్ 18 వ తేదీన ప్రారంభమై ఏప్రియల్ 30 వరకు కొనసాగుతుంది.

భారత స్వతంత్ర పోరాటంలో స్వరాజ్య సాధనకై నిర్మాణ కార్యక్రమమును గూర్చి మహాత్ముడు శంఖారావమును పూరించినది విజయవాడ నుంచే కదా!

1921 వ సంవత్సరములో కోటి మంది సభ్యులు, కోటి రూపాయల స్వరాజ్య నిధి 25 లక్షల రాట్నములు, మద్యనిషేధము, అస్పృశ్యత నివారణ గాగల నిర్మాణ కార్యక్రమము యొక్క దివ్య సందేశం యిచ్చినచోటు యిది.

అట్టి పవిత్రమైన విజయవాడలో ఈ సర్వోదయ సమ్మేళనంలో జరుగు కార్యక్రమములను విజయవంతము చేయుటకు అన్ని విధముల సహాయ, సహకారములు అందించవలయునని, విశాఖముల ద్వారా, వస్తురూపంగా దాతలు సహకరింప ప్రార్థన

విశాఖములు యిచ్చే దాతలు స్వాగత సమితి కార్యాలయం 4వ సర్వోదయ సమ్మేళనం, ఆంధ్రరత్న భవనము, విజయవాడ, చిరునామాకు పంపగలరు.

రాష్ట్రంలోని రాజస్థాన్ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

హైదరాబాదు, ఏప్రిల్ 3

ఆంధ్రప్రదేశ్‌లో నివాసంగావున్న రాజస్థాన్ విద్యార్థుల వైద్యం, ఇంజనీరింగు, టెక్నికల్ కాలేజీలలో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సుగాని, లేక పరిశోధన చదువుతున్న వాళ్లకి స్కాలర్ షిప్పులు యివ్వబడతాయి.

ఈ సందర్భంలో తగు ఫారాలు ఆంధ్రప్రదేశ్ మార్వాడి సమ్మేళన సెంట్రల్ ఆఫీసు, 451 సర్వోదయ, హనుమాన్ హిమాయత్‌నగరు, పైన పేర్కొన్న వారివద్ద దొరుకుతాయి, దరఖాస్తులు యీనెల 30 తేదీలోగా కార్యదర్శికి చేరవలెను.

తరకటూరు హత్య కేసు

అనుమానంపై 14 మంది అరెస్టు

బందరు, ఏప్రిల్ 3

ఇక్కడకు సమీపంలో వున్న తరకటూరు గ్రామంలో జరిగిన హత్య కేసు సందర్భంగా యీమధ్య బందరు పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ యం. లక్ష్మయ్య నాయుడు అనుమానితులైన వారిని 14 మందిని అరెస్టు చేసినట్లు తెలుస్తోంది.

కాట్రగడ్డ శ్రీనివాసరాయణ కాట్రగడ్డ రంగయ్య, బాసా నరసయ్య, గంగుమూరి వీరవెంకయ్య, కాట్రగడ్డ కేశవరాయుడు, కాట్రగడ్డ రెడ్డయ్య, కాట్రగడ్డ పాపారాయుడు, కాట్రగడ్డ ఉదయభాస్కరరావు, కాట్రగడ్డ కృష్ణారావు బాసా లక్ష్మీనారాయణ, బాసా కృష్ణమూర్తి, బాసా కేశవరావు, అనే కేశవనాయుడు, పుప్పాల నాగేశ్వరరావు పుప్పాల రామ్మూర్తి కుమారుడు పుప్పాల నాగేశ్వరరావులను పోలీసులు అనుమానంపై అరెస్టు చేసి జ్యుడిషియల్ సెకండ్ క్లాసు మేజస్ట్రేట్ కోర్టులో కేసు దాఖలు చేశారట.

ఫిబ్రవరి 18 వ తేదీ రాత్రి తరకటూరు గ్రామంలో శ్రీ యర్రపోతు సత్యనారాయణను పై 14 మంది కొట్టగా మరణించినట్లు బందరు ఆసుపత్రిలో చేర్చగా చనిపోయాడనీ, పొలంలో దొంగిలించబడిన జనప కట్టల తగాయితాలో చనిపోయిన సత్యనారాయణ మధ్యవర్తిగా వచ్చి శాంతవచనాలు పలుకగా అతన్ని కొట్టి చంపారని పోలీసుల కథనం ప్రకారం తెలియవచ్చింది. (స్వ. వి.

ముగ్గు మూడి ఫిర్కాలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా

మంత్రి వద్దకు రాయబారం

హైదరాబాదు, ఏప్రిల్ 3

ముగ్గు మూడి ఫిర్కాలోని వెల్లంటి డొల్లా కందుకూరు, కందమూరు, ముగ్గుమూడి గ్రామాలలో విద్యుచ్ఛక్తి సరఫరాను గూర్చి నెల్లూరు ఎం. ఎల్. ఎ. శ్రీ జి. సి. కొండయ్య విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిని కలసుకుని మెమొరాండంను అంద చేసారు.

ఈ వర్షకాలాన్ని గూర్చి వివరాలు సేకరించి రెండు సంవత్సరాల క్రితమే తగు ఏర్పాట్లు చేయడానికి నిర్ణయించబడింది. కాని-యింతవరకూ ఏమీ జరుగలేదు.

మంత్రిగారు విన్నపాన్ని గమనించి యిచ్చిన హామీ వలన, త్వరలోనే యీ గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా అయితే, వ్యవసాయదారులు, పేద ప్రజలకు ఉపకారం కలుగుతుంది.

ప్రైవేటుఉపాధ్యాయుల మహాసభలు వాయిదా

విజయవాడ, ఏప్రిల్ 3

అన్ని కార్య కారణాముల వల్ల ప్రైవేట్ ఉపాధ్యాయుల ద్వితీయ మహాసభలు వాయిదా పడినవిత్వరలో మహాసభల ఏర్పాట్లు గురించి ప్రకటించగలమని ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం కార్యదర్శి ప్రకటిస్తున్నారు.



ఆక్స్‌ఫర్డ్‌లోని బ్రేసెనోస్ కాలేజి ప్రిన్సిపాల్. హెన్లీ-ఆన్-థేమ్స్‌లోని అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ప్రిన్సిపాల్ నర్‌నోయేల్ ఫ్రెడరిక్ హాల్ శనివారంనాడు నగరంలో సుచివాలయ భవనంలోని కమిటీ గదిలో పరిపాలనా వ్యవహారాలపై ప్రసంగిస్తున్న దృశ్యం.

సముద్ర కెరటాలతో విద్యుదుత్పత్తి

మాస్కో, ఏప్రిల్ 3

సముద్ర కెరటాలతో పనిచేసే తొలిసోవియట్ ప్రాయోగిక విద్యుత్ కేంద్రం, సోవియట్ యూరోపియన్ భాగంలో వాయవ్య ప్రాంతంలో వచ్చే సంవత్సరం నిర్మించబడుతుంది దీని నిర్మాణ పథకాలు తయారయాయి.

ఇది కిస్లయాగుబావద్ద నిర్మించబడుతుంది. కిస్లయాగుబా అన్నది ఒక చదరపు కిలో మీటరు వైశాల్యం గల లోతైన చిన్న జలాశయం. ఇది 30 మీటర్ల పొడుపుగల సన్నని జలసంధి ద్వారా తెల్ల సముద్రంతోకలపబడి వుంది. ఇక్కడ కెరటాలు అట్టే పెద్దవి కాకపోయినా తక్కువ ఖర్చుతో ప్రయోగం జరపడానికి వీలుంటుందని విద్యుత్ కేంద్ర నిర్మాణానికి యీ స్థలం ఎంచుకోబడింది. ఈ కేంద్రంలో అమర్చబడే మూడు టర్బయిన్లలోనూ రెండు సోవియట్ దేశంలోనే డిజైన్ చేయబడి నిర్మించబడుతున్నాయి.

సోవియట్ దేశపు వాయవ్య ప్రాంతంలోని సముద్రాలలో పెద్ద కెరటాలు లేస్తాయి కాబట్టి ఎక్కువ కెపాసిటి గల విద్యుత్ కేంద్రాలు నిర్మించవచ్చునని భావిస్తున్నారు.

వాటిలో మొట్టమొదటిది 70 చదరపు కిలోమీటర్ల వైశాల్యంగల ఒక చిన్న సముద్రంపై 320 000 కిలోవాట్లకెపాసిటీగల లుంబొవ్‌స్క్ విద్యుత్ కేంద్రం కావచ్చును. కులోయ్ మెజెన్ నదుల ముఖద్వారం వద్ద 18 లక్షల కిలోవాట్ల విద్యుత్ కేంద్ర మొకటి నిర్మించబడవచ్చును మెజెన్ సముద్రంపై కూడా 140 లక్షల కిలోవాట్ల కెపాసిటీగల విద్యుత్ కేంద్ర మొకటి నిర్మించబడే అవకాశమున్నది. (టాస్)

క్యూబాతో ఈక్వెడార్ తెగతెంపులు

అర్జెంటీనా నూతన ప్రభుత్వాన్ని గుర్తించరాదని నిర్ణయం

క్విటో, ఏప్రిల్ 3

క్యూబాతో దౌత్య సంబంధాలను తెగతెంపులు చేసుకోవాలనీ, అర్జెంటీనా నూతన ప్రభుత్వాన్ని గుర్తించరాదని ఈక్వడార్ ప్రభుత్వం నిర్ణయించినట్టు నిన్న ఇక్కడ అధికార ప్రకటన వెలువడినది.

కజఖ్‌స్థాన్‌లో బోర్డింగుపాఠశాలలు

ఆల్మాఅటా, ఏప్రిల్ 3

సెప్టెంబరు 1న ప్రారంభమయ్యే విద్యా సంవత్సరంలో కజఖ్ స్థాన్ బోర్డింగు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 50 శాతం పెరుగుతుంది. ప్రస్తుతం కజఖ్‌స్థాన్ స్కూలు పిల్లలలో నూటికిద్దరు మాత్రమే యిలాంటి పాఠశాలల్లో వున్నారు. 1965 నాటికి వారి సంఖ్య 5 రెట్లు పెరగవచ్చును. కారణమేమంటే బోర్డింగు పాఠశాలలు ప్రజాఖిమాన్ని బాగా చూరగొన్నాయి. ఈ సంవత్సరం యీ పాఠశాలలకు తమ పిల్లలను పంపదలచుకున్నవారి దరఖాస్తులలో సగం మాత్రమే అంగీకరించబడ్డాయి.

ఈ పాఠశాలల్లో పిల్లలకు, వసతి, భోజనం మొదలైన వాటికయే కర్చులలో పదియవ వంతు మాత్రమే తల్లి తండ్రులు చెల్లిస్తారు. పిల్లలకు సంగీతం చిత్రకళ మొదలైనవికూడా నేర్పుతారు. వారు ఆటలు, నృత్యాలు యాత్రలు సాగిస్తారు. వారు వారానికొకరోజూ ఏడాదికి మూడు సార్లు సెలవలకూ తమ ఇళ్ళకు వెళ్ళవచ్చును ఇక్కడ విద్య పూర్తి అయేకవిద్యార్థులు ఉన్నతవిద్యాసంస్థలోనైనా నిరాటంకమైన

విజయవాడలో ఇంటి పన్ను పెంచినందుకు నిరసన

మంత్రి వద్దకు రాయబారం వెళ్ళాలని నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, ఏప్రిల్ 3

విజయవాడ పట్టణంలో ఇళ్ళ పన్నులను చట్టవిరుద్ధంగా పెంచుతున్నందుకు పట్టణ రేటు పేయర్ల సంఘ కార్యవర్గం శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షతను గత ఆదివారం నాడు సమావేశమై తీవ్ర నిరసన ప్రకటించారు అవసరమయితే కోర్టుకు సయితం వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలని తీర్మానించారు.

శ్రీయుతులు యం. రామమూర్తి టి. విశ్వనాథరావు, యం. వి. శివశర్మ, జి. హనుమంతరావు, టి. అదినారాయణ ప్రభృతులతో కూడిన ప్రతినిధి వర్గాన్ని మునిసిపల్ వ్యవహారాల శాఖా మంత్రి వద్దకు పంపడానికి కూడా నిర్ణయించారు.

పెనుగొండలో బ్లాకు ప్రారంభోత్సవం

గూడెం, ఏప్రిల్ 3

జాడేపల్లిగూడెంకు యిరవై నాలుగు మైళ్ళ దూరంలోగల పెనుగొండ గ్రామంలోని అభివృద్ధి బ్లాకుకు కలెక్టరు శ్రీ పై. ఎం. నిర్ధర్ ఖాన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. ప్రస్తుతమున్న పేల రూపాయలు ఖర్చుపెట్టబడునని. పెనుగొండ సమితికి పన్నెండు లక్షల రూపాయలు కేటాయించబడిందని అప్పటికి యిది పరిపూర్ణ స్వరూపం దాలుస్తుందని కలెక్టరు అన్నారు.

పశ్చిమ గోదావరి జిల్లా కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు ప్రెసిడెంట్ శ్రీ జవ్వాది లక్ష్మయ్య నాయుడు అధ్యక్షత వహించారు.

సమితి అధ్యక్షులు శ్రీ నూలి లక్ష్మీనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. (స్వ. వి.)

టర్కీ అభివృద్ధి పరిణామాలకు పెట్టుబడి

అంకారా, ఏప్రిల్ 3

టర్కీ ప్రధాన మంత్రి అభివృద్ధి పరిణామాలకు గాను పెట్టుబడి పెట్టబడుతుందని టర్కీ ప్రభుత్వ పరిణామాలకు సంబంధించి ప్రధాన సలహాదారుడు డిచ్చి ప్రకటించినట్లు ప్రొఫెసర్ జస్టిన్ బెర్‌జెస్ అన్నాడు.

విస్కోస్ స్టాండర్డ్ రేస్టరన్ ఇన్‌కార్పొరేటెడ్ అధ్యక్షుడు డైరెక్టర్ శ్రీ జె వి పికరింగ్

లలిత సంగీత పోటీలు

సికింద్రాబాదు, ఏప్రిల్ 3

రైఫిల్ రేంజ్ శ్రీ సీతారామ భక్త సమాజంవారు ఈ నెల 5వ తేదీ నుంచి జరుపు వసంత నవరాత్రోత్సవ సందర్భంలో లలిత సంగీత పోటీలు నిర్వహించి రెండు బహుమతులు యివ్వడానికి నిర్ణయించినట్లు శ్రీ అయ్యగారి కృష్ణమూర్తి తెలియచేస్తున్నారు.

ఈ పోటీలలో స్త్రీ పురుషులు పాల్గొనవచ్చు. ప్రవేశ రుసుం యాభై నయాపైసలు. దరఖాస్తు ఫారములు కార్యదర్శి వద్ద ఉచితంగా లభిస్తాయి. దరఖాస్తులను ఈ నెల 10 వ తేదీ రాత్రి 9 గంటల వరకు స్వీకరిస్తారు.

పోటీ ఈ నెల 13 తేదీ నిర్వహించబడుతుంది. పోటీకి సంబంధించిన ఇతర నిబంధనలు కార్యదర్శి మంచి తెలుసుతో వచ్చు.

వర్ధమాన దేశాలలో 350 ప్రాజెక్టులకు సోవియట్ సహాయం

మాస్కో, ఏప్రిల్ 3

ఆర్థికంగా వెనుకబడిన ఆసియా, ఆఫ్రికా దేశాలలో సోవియట్ సహాయంతో సుమారు 350 పారిశ్రామిక వ్యవసాయక ప్రాజక్టులు నిర్మాణంలో వున్నాయి. గడచిన ఏడేళ్ళలోనూ సోవియట్ దేశం యీ దేశాల ప్రధాన ఆర్థిక శాఖల అభివృద్ధికి 200 కోట్లు రూబుల్సుకు పైగా దీర్ఘ కాలిక ఋణాలిచ్చింది

స్వతంత్రాభివృద్ధి పథాన్ని చేబట్టి సిద్ధంచెస్తున్నారు వారిది నిజంగా సాహస కృత్యమే

ప్రాచీన కాలంనుండి 7 వ శతాబ్దంలో దేశాన్ని ఆరబ్బులు జయించేవరకూ ఇరాన్ చరిత్ర, పద్యరూపంలో లిఖించబడింది గ్రంథంలో పెర్షియన్ భాషలో వెలువడిన యీ పద్యకావ్యం ప్రచురణలు 15 వ శతాబ్దం మధ్య కాలం తరవాత తయారయిన వ్రాత ప్రతుల ఆధారంగా ప్రచురించబడినవే, ఇప్పుడున్న యీ పద్యకావ్యం వ్రాత ప్రతులలో అతి ప్రాచీనమైన అయిదు ప్రతులు (13వ 15 వ శతాబ్దాలకు చెందినవి) ఆధారంగా యీ గ్రంథాన్ని సంకలనం చేశారు సోవియట్ పండితులు ఈఅయిదు ప్రతులలోనూ మూడు లెనిన్ గ్రాడ్‌లో వున్నాయి.

ఓమర్ ఖయ్యామ్ రచించిన గణిత శాస్త్ర గ్రంథాలనూ వాటి రష్యన్ అనువాదాలనూ యీ సంవత్సరం ప్రచురించడానికి నిర్ణయమైంది. "మన్యోషూ" అనే జపానీస్ పద్య సంపుటికి రష్యన్ అనువాదం పూర్తి అయింది. (టాస్.)

మాధవరం విద్యార్థులకు మధ్యాహ్నభోజన సౌకర్యం

గూడెం, ఏప్రిల్ 3

పరిమెళ్ళలోని పేద విద్యార్థులకు విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ సి.ఎస్.ఎస్. మూర్తి వస్త్రాలను పంచిపెట్టారు. ఆ సందర్భమున శ్రీ మూర్తి రాజు అధ్యక్షత వహించారు.

పరిమెళ్ళలో సీనియర్ బేసిక్ స్కూలు ప్రారంభించటానికి తలపెట్టినట్టు డిప్యూటీ డైరెక్టరు చెప్పారు. శ్రీయుతులు యు.ఎస్. బాలాజీ, కె. ఆర్. ఎస్. శర్మ మున్నగు పెద్దలు మాట్లాడారు.

ఆదేరోజున మూడవరోజులో ఉచిత మధ్యాహ్నభోజన కేంద్రానికి డిప్యూటీ డైరెక్టరు ప్రారంభోత్సవం చేసారు. శ్రీయుతులు వి. జనార్దనరావు, పి. బ్రహ్మన్న, శేషయ్య మాట్లాడారు.

పెంటపాడు హైస్కూలు వార్షికోత్సవం

గూడెం, ఏప్రిల్ 3

పెంటపాడు హైస్కూలు వార్షికోత్సవం శ్రీ సుబ్రహ్మణ్యరెడ్డి అధిపత్యమున యిటీవల జరిగింది.

హైస్కూలు స్థాపకులైన కీ॥ శే॥ ఎస్. టి. వి. నరసింహాచార్యుల ఔదార్యాన్ని గూర్చి వర్ణించారు. శ్రీమతి ఎస్. టి. భాగ్యలక్ష్మమ్మ, శ్రీ డి. వెంకటస్వామి నాయుడు మున్నగు పెద్దలు మాట్లాడారు.

కుమారి ఎం. రంగమ్మరెడ్డి బహుమతులను పంచి పెట్టారు.

శ్రీ టి. సుబ్రహ్మణ్యం అతిథులకు స్వాగతం చెప్పారు. శ్రీ జ. రంగాచార్యులు వార్షిక నివేదికను చదివారు.

జి. హనుమంతరావు పిటిషన్‌కు అనుమతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3

మాజీ శాసన సభ్యుడు, చిక్కడపల్లి పీపుల్స్ హెల్త్ సింగ్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు అయిన శ్రీ జి. హనుమంతరావు, శ్రీమతి వెంకులమ్మ పెట్టుకొన్న రిలిటిస్ పిటిషన్‌ను న్యాయమూర్తి శ్రీ జి. చంద్రశేఖర శాస్త్రి అనుమతించారు.

డాక్టర్ ఎస్. ఎస్. పిల్లై అనే అతను ఏడవ నగర మేజిస్ట్రేట్‌లో దాఖలు చేసిన ఒక క్రిమినల్ ఫిర్యాదు లో హెల్త్ సింగ్ సొసైటీ అప్పులపూర్తిగా తీర్చకుండానే సొసైటీ డబ్బుతో కట్టిన ఇల్లును శ్రీమతి వెంకులమ్మ శ్రీ హనుమంతరావు ప్రోత్సాహంతో అమ్మివేసినదని ఆరోపించారు.

దానిపై వారిమీద కేసుపెట్టబడింది. కాని ఈ విధంగా చర్యలు ప్రారంభించటానికి సహకార సంఘాల రిజిస్ట్రార్ అనుమతి కావలసి ఉంటుందని, ఆ అనుమతి తీసుకోనందున ఈచర్యలు నైతికమైనవి కావని వీలు లేదని హైదరాబాదు సహకార సంఘాల చట్టం 66వ సెక్షన్ ప్రకారం పిటిషనర్లు అభ్యంతరాలు తవ్వదీశారు. ఈ అభ్యంతరాలను మేజిస్ట్రేట్ త్రోసివేశారు దానిపై వారు చీఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో క్రిమినల్ రివిజన్ పిటిషన్ పెట్టుకొన్నారు. అర్జీ త్రోసివేయబడింది. అతర్వాత ఈ ప్రస్తుత పిటిషన్‌ను హైకోర్టుకు పెట్టుకోగా హైకోర్టు అభ్యంతరాలను అంగీకరించి శ్రీ పిల్లై ఫిర్యాదును కొట్టి వేసినది.

శ్రీయుతులు డి. ఎమ్. దేశ్‌ముఖ్, కె. వి శర్మ దరఖాస్తు దాతల తరపున వాదిస్తున్నారు.

లోహాల రహస్యాలు

సింతటిక్ పదార్థాలు (కృత్రిమవు పదార్థాలు) మన నిత్య జీవితంలోంచి లోహాలను సంపూర్ణంగా తొలగించివేసే స్థితివస్తుందా?

అలాజరుగకపోవచ్చును. సింతటిక్ పదార్థాలతోపాటే లోహాలుగూడా ఉంటూఉండవచ్చును. ఎందువల్లనంటే లోహాలు కొత్త గుణాలను పొందుతున్నాయి, గత కొలది దశాబ్దాలుగా యేమి జరుగుతూ వచ్చిందో ఒకసారి పరిశీలిద్దాము.

నలభై లేదా యాభై సంవత్సరాల క్రితం దుక్కియినుముకు ఒక చదరపు మిల్లీ మీటర్‌కు 8-10 కిలోగ్రాముల పటుత్వం ఉండేది. ఇప్పుడు పటుత్వం 7-8 రెట్లు పెరిగింది. ఇతర లోహాల విషయంలోకూడా దాదాపు యిలాగే జరిగింది.

లోహ విజ్ఞాన శాస్త్ర వేత్తలు దీనిని యెలా సాధించగలిగారు? మొదటి విషయం కొత్త మిశ్రమాలను సృష్టించటం ద్వారా రెండవది వేడి "ట్రీట్‌మెంటు" ద్వారా లోహాలకు వేడి ట్రీట్ మెంటు" యిచ్చినప్పుడు వాటి స్ఫటిక నిర్మాణంలో మార్పులు వస్తాయి దీని ఫలితంగా లోహాల పటుత్వం చాలా యెక్కువవుతుందని విజ్ఞాన వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఉదాహరణకు, ఒక చదరపు మిల్లీ మీటర్ యొక్క పటుత్వాన్ని యీ పద్ధతి ద్వారా 300-400 కిలోగ్రాములకు పెంచవచ్చును. కాని యింకా పేరే అవకాశాలు కూడా ఉన్నాయి.

కొంత కాలం క్రితం వైజ్ఞానిక్ ఫ్రెంకెల్ అనే సోవియట్ విజ్ఞాన వేత్త, టైలర్ అనే ఇంగ్లీషు విజ్ఞాన శాస్త్ర వేత్త విడి విడిగా కొన్ని పరిశోధనలు జరిపారు.

లోహాల్లో, వాటి స్ఫటిక నిర్మాణంలో కొన్ని అసంపూర్ణతలు ఉన్నాయి. ఈ అసంపూర్ణతల వల్లనే లోహాల పటుత్వం తగ్గుతున్నదని వారి పరిశోధన.

ఈ అసంపూర్ణతలను ఎలక్ట్రానిక్ గటమూ, వాటిని చలనచిత్రీకరించటమూ కూడా యిప్పుడు సాధ్యమవుతున్నది.

లోహాలను పోతపోస్తున్నప్పుడు యీ అసంపూర్ణతలు యేర్పడుతాంది. తర్వాత ఫోర్జింగ్, రోలింగ్, డ్రాయింగ్ చేసే సందర్భంలో యీ అసంపూర్ణతలు మరింత పెరుగుతాయి, కాని యీఅసంపూర్ణతలను తగ్గించటానికి మార్గాలు ఉన్నాయి. ఇది సులభ సాధ్యమైన పనికాకపోయినా ఫలితాలు మాత్రం బాగానే ఉంటున్నాయి. ఈ కృషి ద్వారా ఊహించటానికే వీలులేనంతటి పటుత్వంగలలోహాలనుసృష్టించవచ్చును.

సోవియట్ విజ్ఞానశాస్త్ర పరిషత్తులో కరస్పాండింగ్ సభ్యుడయిన ఇవాన్ ఓడింగ్ అప్పుడే అసంపూర్ణతలు సంపూర్ణంగా తొలగించబడిన లోహాల నమూనాలను తయారు చేశారు. అతడు రూపొందించిన స్వచ్ఛమైన ఇనుపస్తంభం ఒక చదరపు మిల్లీ మీటర్‌కు 1 400కిలోగ్రాములను తట్టుకొన గలిగింది ఇది ఊహించటానికే అసాధ్యమైన విషయం.

ఈనాడు సోవియట్ విజ్ఞానశాస్త్ర వేత్తలు అతిపటుతరమైన లోహాలను రూపొందించటానికి కృషిచేస్తున్నారు

ఇటీవల నగరంలో జరిగిన స్టాన్‌వాక్ డీలర్ల సమావేశంలో "ఇ. యస్. యస్ ఐ." బ్రాంచి మేనేజర్ శ్రీ అలెగ్జాండర్ ప్రసంగించినప్పటి దృశ్యం.

ఆరు రాష్ట్రాలతో గుల్షాతీసంఘం తుది చర్చలు

—:(O):—

ఉదక మండలంలో ఏర్పాటు

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఏప్రిల్ 16 వ తేదీనుంచి 26 వ తేదీ వరకు ఆరురాష్ట్రాల ప్రతినిధులతో గుల్షాతీకమిషన్ తన తుదిచర్చలు జరుపనున్నది. ఈ చర్చలు ఉదకమండలంలో జరుగుతాయి.

ఆంధ్రప్రదేశ్, మదరాసు, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరు, ఒరిస్సా, రాష్ట్రాలు ఈ చర్చలలో పాల్గొంటాయి.

అవసరమైన పక్షంలో చర్చలను ఈ నెలాఖరువరకు కూడా పొడిగించే అవకాశం ఉన్నది.

కృష్ణ, గోదావరిజలాల వినియోగ అవకాశాలను అంచనాకట్టడానికి

అద్భుతంగా పనిచేస్తున్న అమెరికన్ సౌర ఉపగ్రహం

వాషింగ్టన్, ఏప్రిల్ 3

సౌర ఉపగ్రహాన్ని సూటిగా పరిశీలించేటందుకు అమెరికా కొత్తగా మొట్టమొదటగా అంతరిక్షంలోనికి పంపిన ఉపగ్రహం అనుకున్న దానికంటే శక్తిమంతంగా పనిచేస్తున్నది.

కేప్ కెనావరల్ (ఫ్లారిడా) లో మార్చి 7వ తేదీన ప్రయోగించిన ఆర్బిటింగ్ సోలార్ అబ్జర్వెటరీ (ఓ.ఎస్.ఓ) ఉపగ్రహం ప్రొజెక్ట్ మేనేజరు డాక్టర్ జాన్ పి. లిండ్సే ఈ సంగతి వెల్లడించారు.

ఓ.ఎస్.ఓ. ఉపగ్రహంలోని 18 ప్రయోగపరికరాలు 'బాగా పనిచేస్తున్నా'యని, ఎంతో ప్రాణ్యమైన సమాచారాన్ని భూతల కేంద్రాలకు పంపుతున్నవని అమెరికన్ అంతరిక్ష శాస్త్ర చరిత్రలో ఇంత స్పష్టంగా సంకేతాలు ఇదివరకెప్పుడూ అందలేదని ఒకపత్రికా సమావేశంలో డాక్టర్ లిండ్సే చెప్పారు.

అమెరికా ఇంతవరకూ పంపించిన ఉపగ్రహాల్లో కెల్లా ఆ 458 పౌన్ల బాహ్యం చాలా గొప్పదీ, అత్యుత్తమశాస్త్రీయ పరికరాలు గలదీని. ఇంతకుముందు అంతరిక్షంలోనికి పంపబడిన సమస్త ఉపగ్రహాలకంటే అది వర్తులాకారానికి చాలా దగ్గరగా ఉన్న కక్ష్యను అందుకోగలిగింది. అనుకున్నదానికంటే మూడు రెట్లు కచ్చితంగా అది మార్యునివైపు వయనించగలుగుతున్నది. అమెరికన్ ఉపగ్రహాలన్నిటికంటే దాని శక్తి కొన్ను.

మార్యుడి ఎక్స్‌రేలు, అల్ట్రావైలెట్ కిరణాలు, గామా కిరణాలను అది గ్రహించింది, వాతావరణంలో అవి కలిసి మటుమాయమవటంతో ఇంతవరకు వీటిని గ్రహించి నమోదు చేసిన దేవీ లేవు.

నోబెల్ బహుమాన గ్రహీత ఆర్థర్ కాంప్టన్ మృతి

సెయింట్ లూయీ, ఏప్రిల్ 3

నోబెల్ బహుమాన గ్రహీత, ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త "మానవ పౌరాణికత్వం" పట్ల అటుంటిక విశ్వాసంగల డాక్టర్ ఆర్థర్ హెచ్. కాంప్టన్ మార్చి 15 తేదీని మెదడులో రక్తస్రావం, నిమోనియావల్ల తన 69వ ఏట మరణించారు.

అమెరికా ప్రభుత్వం తొలి అణుబాంబు తయారుచేసేటందుకు తోడ్పడిన లేబరేటరీకి రెండవ ప్రపంచయుద్ధకాలంలో, డాక్టర్ కాంప్టన్ డైరెక్టరుగా ఉన్నారు. ప్రపంచంలో సర్వమానవాళి సంక్షేమం అభివృద్ధి చేసే అణుశక్తి శాంతియుత ప్రయోజనాలను ఆయన ఎప్పుడో ఊహించగలిగారు.

1927లో ఫిజిక్సులో నోబెల్ బహుమానాన్ని డాక్టర్ కాంప్టన్‌కూ, బ్రిటిష్ శాస్త్రవేత్త డాక్టర్ చార్లెస్ విల్సన్‌కూ కలిపి ఇచ్చారు. శాంతి విషయమై ఐన్‌స్టైయిన్ సిద్ధాంతాలలో ఒకదానిని, డాక్టర్ కాంప్టన్ తన 35వ ఏట కనిపెట్టిన ఎక్స్‌రేస్‌లో "కాంప్టన్ ఎఫెక్టు" అనేది దృష్టపడింది.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాల ప్రముఖులకు ప్రజాస్వామ్యం మీద అమెరికన్ గ్రంథాలు పంచిపెట్టేటందుకు ఫ్రీడమ్ హౌస్ బుక్ మెల్ కమిటీని స్థాపించిన 74మందిలో ఆయన కూడా ఉన్నారు.

షికాగో యూనివర్సిటీలో ఆయన 22 సంవత్సరాలు అధ్యాపకుడుగా పనిచేశారు. పిమ్మట సెయింట్ లూయీలోని వాషింగ్టన్ యూనివర్సిటీ ఛాన్సెలర్‌గా కూడా పనిచేశారు.

హైదరాబాదు, ఏప్రిల్ 2

ప్లానింగ్ స్థానిక వరిపాలనాశాఖకు కార్యదర్శిగా శ్రీ సి. నరసింహం పునర్నియామకాన్ని రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది.

అభ్యున్నతిసాధనకు సాంకేతిక సహాయం

లండన్, ఏప్రిల్ 3

సాంకేతిక సహాయం దేనికీ? దక్షిణ ఆగ్నేయాసియా దేశాలలోని ప్రజల శక్తి సామర్థ్యాలను వినియోగంలోకి తీసుకురావడానికి ఇతర రకముల సహాయమును సక్రమంగా వినియోగించుకొనగలగడానికి కూడా సాంకేతిక సహాయం అవసరమే. ఈ విషయంలోనే దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు సహాయపడుతున్నది. కొలంబో ప్రణాళిక రాబోయే సంవత్సరాలలో సాంకేతిక సహాయం ఇదివరకటికంటే ఎక్కువగా కొలంబో ప్రణాళిక ద్వారా జరుగనున్నది.

స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత ఇదివరకటి బ్రిటిష్ ఆధీన ప్రాంతాలకు సహాయం అందించడానికని కామన్వెల్త్ దేశాల పూనికతో ప్రారంభమైనది. కొలంబో ప్రణాళిక రాజకీయ దృక్పథాల ప్రస్తావనయే లేదు. ఈ ప్రణాళికలో ఏదో ఒక దేశానికి ఒక రకం సహాయం కావాలనుకోండి. ఆసహాయం ఇవ్వగల దేశమును చూచి ఆ రెండు దేశాల మధ్య సహకారమునఏర్పాటు చేస్తుంది కొలంబో ప్రణాళిక.

సాంకేతిక సహాయమును సమన్వయం చేయవలసిన అవసరమును గమనించి సాంకేతిక సహకార శాఖను కొత్తగా ఏర్పాటు చేసినది బ్రిటిష్ ప్రభుత్వము.

కిందటి సంవత్సరం సహాయంగా ఇవ్వజూపిన పౌ 18 00.00,000లు హెచ్చించినది బ్రిటిష్-సాంకేతిక శిక్షణకు పౌ. 6,60 00,000 హెచ్చించినది. దక్షిణ, ఆగ్నేయాసియా దేశాలకు 8,000ల మంది నిపుణులను సప్లయ్ చేసినది బ్రిటిష్ ఆసియా దేశాలకు చెందిన 20,000 ల మంది బ్రిటిష్‌లో శిక్షణ పొందారు ఈ పది సంవత్సరాలలోనూ ఇంత వరకూ జరిగిన కృషి సంగతి అటుంచండి. ఇకముందు పరిష్కారం కావలసిన సమస్యలు చాలా ఉన్నవి, వైద్య, ఆరోగ్య సౌకర్యాలు ఎక్కువైనందున జనాభా చాలా ఎక్కువైనది. అయితే సాంకేతిక నైపుణ్యం అభివృద్ధి చెందుతున్నది. కనుక దక్షిణ, ఆగ్నేయాసియా రాజ్యాలు నిబ్బరంగా భవిష్యత్తునఎదుర్కొనగలవుసమస్యలను సంతృప్తికరంగా 'పరిష్కరించగలవు.

పాకిస్థాన్‌కు జర్మనీ సహాయం

కరాచి, ఏప్రిల్ 2

పాకిస్థాన్ ద్వితీయపంచవర్ష అభివృద్ధి ప్రణాళికకింద ఉండే వివిధ ప్రాజెక్టులకు సంబంధించిన ఆర్థికవ్యవస్థను పరిశోధించేందుకు పాకిస్థాన్ కోరికపై యిద్దరు పశ్చిమజర్మనీ జ్యాంకర్లతో కూడిన బృందం యిక్కడికి రానుంది.

ఉప్పునీటిని మంచినీటిగా మార్పు

అమెరికాలో మరో యంత్రాలయం ఏర్పాటు

షికాగో, ఏప్రిల్ 3

ఉప్పునీటిని మంచినీరుగా చాలా తక్కువ ఖర్చుతో మార్చేటందుకు అమెరికా సుస్థిత కృషి చేస్తున్నది. మానవ చరిత్రలో అది బ్రహ్మాండమైన విజ్ఞాన విజయమని సమస్త దేశాలు భావించే ఆ శుభదినంకోసం అమెరికా తీవ్రంగా వేచియున్నిస్తున్నది.

అంతరంగిక శాఖామంత్రి శ్రీ స్టీవర్ట్ ఎల్. యూడల్ ఇక్కడ ఉప్పునీటి యంత్రాలయానికి మార్చి 10వ తేదీన ప్రారంభోత్సవం చేస్తూ ఇలా అన్నారు.

"ఉప్పునీటిని మంచినీరుగా మార్చటంలో చాలా తొందరగా తొలిపోయే ఉత్తమ పద్ధతిని మనం అభివృద్ధి చేయగలిగితే మానవ చరిత్రలో బ్రహ్మాండమైన విజ్ఞాన విజయాలలో ఒకటి సాధించిన వారమవుతామని ప్రెసిడెంటు కెన్నెడీ అన్నదానితో నేనూ అంగీకరిస్తున్నాను."

ఈ ఉప్పు నీరు ఖర్చులను పొదుపు స్థాయికి తీసుకువచ్చే అందుకు జరిగే కార్యక్రమంలో నిర్మింపబడిగాని లేక నిర్మితమవుతున్న గాని ఉన్న 5 యంత్రాలయాల్లో షికాగో యంత్రాలయం ఒకటి.

ఎం.పి.లో ప్రతిపక్షంగా పి. యస్. పి. గుర్తింపు

భూపాల్, ఏప్రిల్ 2

మధ్యప్రదేశ్ శాసనసభలో 88మంది సభ్యులు ఉన్న ప్రజాసోషలిస్టు పార్టీని ప్రతిపక్షంగా గుర్తిస్తున్నట్లు శాసనసభాధ్యక్షుడు శ్రీ కే. యల్. దూబే నేడు తెలియజేశారు.

288 సభ్యులు గల శాసనసభలో ప్రధాన ప్రతిపక్షమైన జనసంఘానికి 41 మంది సభ్యులు ఉన్నారు.

బొంబాయి మేయరుగా శ్రీ షా ఎన్నిక

బొంబాయి, ఏప్రిల్ 2

శ్రీ నాగిన్ దాస్ షా (కాంగ్రెస్) బొంబాయి కార్పొరేషన్ మేయరుగా ఎన్నికయ్యారు.

ఆయన సంయుక్త మహారాష్ట్ర సమితికి చెందిన కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. మస్సీని 88 ఓట్ల తేడాతో ఓడించారు.

శ్రీ పాదసుబ్రహ్మణ్య శాస్త్రి సంస్మరణ సభ

రాజమండ్రి, ఏప్రిల్ 3

కళారచయితగా ఆంధ్ర దేశంలో పేరెన్నికగన్న కీ. శే. శ్రీ పాదసుబ్రహ్మణ్యశాస్త్రి సంస్మరణసభ నిన్నటి రోజున హిందూసమాజంలో డాక్టరు తోలేటి వరకరాజుపంతులు అధ్యక్షతన విజ్ఞానగోష్ఠివారి ఆధ్వర్యాన జరిగింది.

శ్రీయుతులు వరకరాజు క్రొవ్విడి లింగరాజు పోకూరి సూర్యనారాయణమూర్తి పలుకూరి లక్ష్మీపతి శాస్త్రి - రామభద్రశాస్త్రి - బులుసు సీతారామశాస్త్రి - శ్రీమతి అద్దెపల్లి విజే కానందదేవి గారలు కీర్తిశేషులైన శ్రీపాదవారి కళారచన ప్రతిభను మూర్తీభవించిన తెలుగుతత్వమునూ తెలుగు సారస్వతానికివారి చిరస్థాయి యైనసేవనూ ప్రశంసిస్తూ ప్రసంగించారు. (స్వ. వి.)

మదరాసు ప్రాంతీయ ఆహారశాఖ డైరెక్టర్‌గా శ్రీ రమేశన్ నియామకం

హైదరాబాదు, ఏప్రిల్ 2

వల్లిక్ వట్కు శాఖలో సంయుక్త కార్యదర్శిగా పనిచేస్తున్న శ్రీ యస్. రమేశన్, రాష్ట్ర ప్రభుత్వంనుండి కేంద్రప్రభుత్వ సర్వీసుకు మార్చబడినారు.

కేంద్ర ఆహార వ్యవసాయశాఖలో మదరాసు ప్రాంతీయ (ఆహారశాఖ) డైరెక్టరుగావీరు నియామకమయ్యారు.

చేనేత పనివారి స్థితి గతులు

—:(O):—

పరిశీలించుటకు ఉన్నతాధికార సంఘం ఏర్పాటు చేయాలని శ్రీ జి. కోటయ్య విజ్ఞప్తి

ఏలూరు, ఏప్రిల్ 3

చేనేతవస్త్ర పరిశ్రమను చేనేత పారిశ్రామికులను ఎదుర్కొనుచున్న వివిధ సమస్యలను పరిశీలించుటకు వెంటనే ఒక ఉన్నతాధికార సంఘమును నియమించాలని ఆంధ్రరాష్ట్ర జాతీయ చేనేత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. కోటయ్య యీ క్రింది విధముగా ప్రకటన చేయుచున్నారు.

"రాష్ట్రములో చేనేత పరిశ్రమస్థితి ప్రోత్సాహకరముగా లేదు. పరిశ్రమకు ప్రధానమైన రంగులు రసాయనములు, నూలు ధరలు పెరిగినందున చేనేతవస్త్రం మిల్లు వస్త్రంతో పోటీ చేయలేకపోతూ వుంది.

మిల్లులకు కేటాయించిన గుడ్డను ప్రణాళికాకాలము పూర్తికాక ముందే వుత్పత్తిచేసి- ఇంకా అదనముగా బట్టను వుత్పత్తిచేసి భారతదేశ మార్కెట్లన్నిటినీ మిల్లుగుడ్డలతో మిల్లుయజమానులు ముంచెత్తుచున్నారు. ఈ దారుణమైన పోటీకి చేనేత వస్త్ర పరిశ్రమతట్టుకోలేక పోతూవుంది.

భారత ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి చేనేత పరిశ్రమకు మిల్లు పోటీ నుండి శాశ్వతమైన రక్షణ కల్పిస్తేనే చేనేత పరిశ్రమ చేనేత పారిశ్రామికుడు క్షేమంగా వుండుటకు వీలవుతుంది లేని యెడల మిల్లుపోటీతోదినదినగండముతో యీ పరిశ్రమ పారిశ్రామికుడు కాలం వెళ్ళబుచ్చ వలసి ఉంటుంది.

సుమారు 25 సంవత్సరముల పైనుండి చేనేత పరిశ్రమకు మిల్లు పోటీ మంది రక్షణ కావలెనని చేనేత ప్రజానీకమంతా ఏక కంఠముతో ఎలుగుత్తి చాటుతూవుంది. స్వాతంత్ర్యము పొందిన 15 సంవత్సరములైనా యీ పరిశ్రమకు శాశ్వతమైన రక్షణ యీనాటి వరకు కల్పించకపోవుట మన కాంగ్రెస్ ప్రభుత్వము యొక్క వుదాసీనభావమేనని నొక్కి వక్కాణించవలసి వస్తోంది. శాశ్వతమైన సహాయము కొరకు ఎన్ని ప్రజాతీకలు చేసినా ఎన్ని కోట్లరూపాయిలు ఖర్చు పెట్టినా వృథా అగుటయే తప్ప ఏమీ ప్రయోజనములేదు

ప్రస్తుతంచేనేతరంగంలో ఏర్పడివున్న పరిస్థితులను సమగ్రమైన పరిశీలన జరిపించుటకు మనరాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఒక వున్నతాధికార సంఘమును ఏర్పాటు చేయాలి.

మంత్రులకు వెనుకబడిన తరగతుల సంఘ సన్మానం

హైదరాబాద్, ఏప్రిల్ 3

ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం నిన్న మంత్రులు శ్రీ వళ్ళంరాజు, డాక్టర్ లక్ష్మీ నరసయ్య శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మిని సన్మానించింది.

మంత్రులకు, వెనుకబడిన తరగతులకు చెందిన శాసన సభ్యులకు సంఘ అధ్యక్షుడు శ్రీ జి. అచ్చన్న స్వాగతం చెప్పారు.

సన్మానానికి శ్రీ వళ్ళంరాజు కృతజ్ఞత తెలుపుతూ వెనుకబడిన తరగతుల సమగ్ర అభివృద్ధికి అవిరళ కృషి చేయాలన్నారు. కమ్యూనల్ జి. ఓ. పై ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి హామీ నిచ్చినందువల్ల జి.ఓ. అమలుకు సంబంధించి ఆందోళ పడనవసరంలేదన్నారు.

వెనుకబడిన తరగతుల అభివృద్ధికి ప్రభుత్వం కల్పించిన అవకాశాలను వినియోగించుకోవాలని డాక్టర్. లక్ష్మీ నరసయ్య విజ్ఞప్తి చేశారు. కాలగమనంతో పాటు అభివృద్ధిచెంద వలసిందిగా మంత్రి మీర్ అహమ్మద్ అలీ ఖాన్ హితవు చెప్పారు.

స్వాగత పత్రాన్ని శ్రీ శారాయణరావు సమర్పించారు.

శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాలు

హైదరాబాదు, ఏప్రిల్ 2

ఈ నెల 18 వ తేదీ శుక్రవారం నుంచి, 19 వ తేదీ గురువారం వరకు, హైదరాబాదులోని మహీరాబాద్‌లో వేంచేసి ఉన్న శ్రీ సీతారామస్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి.

ఉత్సవ దినములలో ప్రతినిత్యం ఉదయం 7 గంటల నుంచి సహస్రనామార్చన జరుగుతుంది. ప్రతినిత్యం భజనలు, హరికథ కాలక్షేపాలు కూడా ఏర్పాటు చేయబడినవి. శ్రీ హరి సన్నిధి ఆస్థాన మహా సభల అధ్యక్షులగు శ్రీ సన్నిధి రామయ్యగారు ఈ ఆధ్వర్యం వహిస్తున్నారు.

అగ్నిప్రమాదంలో బాలుని మరణం 120 గుడిసెల దగ్ధం

తాగారంపుడిలో దుస్సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 2

విశాఖపట్టణం దగ్గర తాగారంపుడిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో ఎనిమిది సంవత్సరాల వయస్సుగల ఒక బాలుడు మరణించాడని 120 గుడిసెలు కాలిపోయినవనీ, ఈ రోజు యిక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వార్తలను బట్టి తెలుస్తున్నవి ఈ విషయంలో యింకా వివరాలేమి తెలియ రాలేదు. (స్వ. వి.)

పారిశ్రామిక కార్మికులకు 1330 ఇండ్లు

మైసూరు, ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లలో

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

మైసూరు ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో పారిశ్రామిక కార్మికులకు 1380 ఇండ్లు కట్టించేందుకు ఆ యా రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కొత్త పథకాలు ఫిబ్రవరిలో మంజూరు చేశాయి. ఇందుకు మొత్తం 82 28 లక్షల రూపాయలు అవుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి యీ రాష్ట్రాలకి ఋణంగానూ, సబ్సిడీగాను ధన సహాయం ఉంటుంది.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం ఇండోర్‌లో 484 ఇండ్లు నిర్మించడానికి ఒక సహకార సంఘం తయారు చేసిన పథకాన్ని ఆమోదించింది.

స్కాట్లండ్‌లో అతి ప్రాచీన విశ్వవిద్యాలయం

లండన్, ఏప్రిల్ 2

స్కాట్లాండ్‌లో కంత ప్రాచీనమైనది. 1410 లో స్థాపించబడ్డ సెయింట్ ఆండ్రూస్ విశ్వవిద్యాలయం అక్కడ వసతి గృహాలను, విద్యార్థి సంఘాలను గదులు, ఆటల పొలాలు నిర్మించేందుకు పౌ 1 000,000లు సంపాయించేందుకొక విజ్ఞప్తి చేసింది. ప్రస్తుతం సెయింట్ ఆండ్రూస్‌లో విద్యార్థుల సంఖ్య 2,800 లు (సపెపీ)

అర్జెంటినా నూతన మంత్రి వర్గం

సైనికరాజుల మంత్రులను విరమిస్తూ అధ్యక్షుని ప్రకటన

బ్యూనోస్ ఐర్స్, ఏప్రిల్ 3

అర్జెంటినా నూతన అధ్యక్షుడు జోసిమారిగైడో తనకొత్త మంత్రి వర్గంలో సైనిక శాఖలకు చెందిన ముగ్గురు మంత్రులను నిన్న నియమించారు.

జనరల్ మారినో బార్టలోమే కారేరాస్ యుద్ధశాఖ మంత్రిగాను వైస్ అడ్మిరల్ గాస్టిన్ క్లెమోటి నౌకాదళ మంత్రి, గాను జనరల్ ఆర్టోజాస్ పిల్యేరా వైమానికదళ మంత్రిగాను నియమిత్తులైనారు.

సెయింట్ లూయీ, ఏప్రిల్ 3

నోబెల్ బహుమాన గ్రహీత, ప్రముఖ విజ్ఞాన శాస్త్రవేత్త "మానవ పౌరాణికత్వం" పట్ల అటుంటిక విశ్వాసంగల డాక్టర్ ఆర్థర్ హెచ్. కాంప్టన్ మార్చి 15 తేదీని మెదడులో రక్తస్రావం, నిమోనియావల్ల తన 69వ ఏట మరణించారు.

అమెరికా ప్రభుత్వం తొలి అణుబాంబు తయారుచేసేటందుకు తోడ్పడిన లేబరేటరీకి రెండవ ప్రపంచయుద్ధకాలంలో, డాక్టర్ కాంప్టన్ డైరెక్టరుగా ఉన్నారు. ప్రపంచంలో సర్వమానవాళి సంక్షేమం అభివృద్ధి చేసే అణుశక్తి శాంతియుత ప్రయోజనాలను ఆయన ఎప్పుడో ఊహించగలిగారు.

1927లో ఫిజిక్సులో నోబెల్ బహుమానాన్ని డాక్టర్ కాంప్టన్‌కూ, బ్రిటిష్ శాస్త్రవేత్త డాక్టర్ చార్లెస్ విల్సన్‌కూ కలిపి ఇచ్చారు. శాంతి విషయమై ఐన్‌స్టైయిన్ సిద్ధాంతాలలో ఒకదానిని, డాక్టర్ కాంప్టన్ తన 35వ ఏట కనిపెట్టిన ఎక్స్‌రేస్‌లో "కాంప్టన్ ఎఫెక్టు" అనేది దృష్టపడింది.

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాల ప్రముఖులకు ప్రజాస్వామ్యం మీద అమెరికన్ గ్రంథాలు పంచిపెట్టేటందుకు ఫ్రీడమ్ హౌస్ బుక్ మెల్ కమిటీని స్థాపించిన 74మందిలో ఆయన కూడా ఉన్నారు.

షికాగో యూనివర్సిటీలో ఆయన 22 సంవత్సరాలు అధ్యాపకుడుగా పనిచేశారు. పిమ్మట సెయింట్ లూయీలోని వాషింగ్టన్ యూనివర్సిటీ ఛాన్సెలర్‌గా కూడా పనిచేశారు.

హైదరాబాదు, ఏప్రిల్ 2

ప్లానింగ్ స్థానిక వరిపాలనాశాఖకు కార్యదర్శిగా శ్రీ సి. నరసింహం పునర్నియామకాన్ని రాష్ట్రప్రభుత్వం మంజూరుచేసింది.

వలసవాదులపై అల్జీరియాలో పునర్విజయం

ఇవియాన్‌లో ఫ్రెంచి - అల్జీరియన్ ఒడంబడికపైన సంతకాలు జరిగాయి. ఏడు సంవత్సరాలనుంచి కొనసాగుతూ వచ్చిన వలసయుద్ధం దీనితో అంతమొందుతుంది. ఈ యుద్ధంలో అనేకమంది అల్జీరియన్లు, ఫ్రెంచివారూ హతమారిపోయారు. ఈ ఒడంబడిక అల్జీరియాలో శాంతికి దోహదం చేస్తుంది, అల్జీరియన్లకూ, ఫ్రెంచివిజ్ఞలకూ మధ్యనొత్త సంబంధాలను మైత్రిసహకార సంబంధాలను స్థాపిస్తుంది.

ఇవియాన్ ఒడంబడిక అంతర్జాతీయ రంగానికికూడా ఆశాజనకమైన విషయం. ఫ్రెంచి వలస పెత్తందార్లపైన అల్జీరియా ప్రజల విజయాన్ని ఎలాగో చూచిస్తుంది. ఇన్ని సంవత్సరాలుగా కొనసాగుతూ వచ్చిన అల్జీరియన్ జాతీయ విముక్తి ఉద్యమ ఆశయాలు ఫలించినట్టే. అల్జీరియా ప్రజలు స్వతంత్ర సార్వభౌమాధికార రాజ్యాన్ని స్థాపించుటానికి యీ ఒడంబడికలో గ్యారంటీ యివ్వబడింది. అల్జీరియా రాజ్యానికి అన్నిరంగాల్లో, ముఖ్యంగా జాతీయ రక్షణ, అంతర్జాతీయ వ్యవహారాల్లో సర్వసత్తాధికారం ఉంటుంది. అల్జీరియా రాజ్యం తనకువచ్చిన రాజకీయ సాంఘిక వ్యవస్థను యెన్నుకోవచ్చునని కూడా ఆ ప్రకటనలో ఉన్నది.

ఐదు సంవత్సరాల క్రితం ఫ్రాన్సు బూర్బుహా అనబడియే తట్టల్లో ఒక్కడైన అల్జీరియా ఫ్రాన్సునుండి వేరుకాగలదని ఊహించనవారు ఊహించలేక పోయారంటే, దానిని బట్టి అల్జీరియా ప్రజలు సాధించిన విజయం యెంతటి మహనీయమైనదో అర్థంచేసుకోవచ్చును.

ఫ్రెంచి వలస పెత్తందార్లు అల్జీరియాను తమంతట తామే వదిలివేయటం లేదని వేరే చెప్పనవసరంలేదు. ఏడు సంవత్సరాలు కొనసాగిన పోరాటాన్ని బట్టేగాక, ఇరవై రోజులపాటు కొనసాగిన ఇవియాన్ సంప్రదింపులను బట్టి కూడా యీ విషయాన్ని గ్రహించవచ్చును. ఫ్రెంచి ప్రతినిధులు చివరి నిమిషం వరకూ అల్జీరియా శాశ్వాలికపు ప్రభుత్వంపైన దానిని లొంగదీసే పరతులను యిద్దాలని చూశారు. కాని అల్జీరియా ప్రతినిధులు గట్టిగా నిలబడుటవల్ల వారి స్వతంత్రతేలేమి సాగలేదు. ఫ్రాన్సు అల్జీరియాలమధ్య సంబంధాలు ఒకరి స్వాతంత్ర్యం పట్టుమరొకరికి గౌరవంతో పరస్పర లాభదాయకం పద్ధతిని ననుసరించి ఉండాలని ప్రకటనలో ఉన్నది. అల్జీరియా,సహారా యెడారితో సహా ప్రస్తుత సరిహద్దులలో ప్రాదేశిక సమైక్యతను కలిగిఉంటుందనికూడా తెలియజేయబడింది

అల్జీరియాలో యుద్ధవిరమణ మార్చి19మధ్యాహ్నం నుండి ప్రారంభమయింది. అల్జీరియా ప్రజల స్వయం నిర్ణయాధికారం పైన జనవాక్యం తీసుకొనేవరకూ యుద్ధవిరమణ కాలంలో అల్జీరియాలో ఒకతాత్కాలిక పరిపాలనా సంఘం ఒకటి ఉంటుంది. అది అంతరంగిక వ్యవహారాల విషయం చూస్తుంది, శాంతి భద్రతల విషయం చూస్తుంది, స్వయం నిర్ణయాధికారం అమలుపర్చేందుకు చర్యలు తీసుకొంటుంది. ఈ కాలంలో అల్జీరియాలో ఫ్రెంచిహైకమీషనర్ ఉంటాడు. తాత్కాలికంగా అతడు అల్జీరియా రక్షణ విషయం చూస్తుంటాడు.

ఏ ఒడంబడికలోనైనా కొన్ని లోటుపాటులు ఉంటూనేఉంటాయి. అలాంటి అంశాలు యీ ఒడంబడికలో కూడా ఉన్నాయి ఫ్రెంచివైస్యాలు అల్జీరియాలో ఉండటం అలాంటి అంశాల్లో ఒకటి. అక్రమంగా మూడు సంవత్సరాలలోపల ఉపసంహరించుకొన బడుతాయి అల్జీరియా ఫ్రాన్సుకు మెర్స్-ఎల్-కెబిర్ నౌకాకేంద్రాన్ని 15సంవత్సరాల వరకూ అద్దెకు యిస్తుంది. కొన్ని వైమానిక కేంద్రాలలో వైమానిక కేంద్రాలలూ ఫ్రాన్సు ఉపయోగించుకోటానికి యిస్తుంది అయినప్పటికీ అక్కడ రూపొందించిన చారిత్రక పరిణామాల దృష్ట్యా ఇవి ముఖ్యంకావు అల్జీరియా స్వతంత్ర సార్వభౌమాధికారి దేశంగా అవతరించటమే ముఖ్యవిషయం

ఒడంబడికల ద్వారా సాధింపబడిన మరొక విజయం యేమిటంటే ప్రస్తుతం ఫ్రెంచి సైన్యాలలో పనిచేస్తున్న అల్జీరియా దళ భక్తులు 30 రోజుల్లోపల విడుదల చేయబడుతుతారు ఏడు సంవత్సరాల క్రితం రబాట్ నుండి టునీసుకు విమానంలో వెళుతుండగా ఫ్రెంచివారు విద్రోహ పూరితంగా పట్టుకొన్న ఐదుగురు అల్జీరియన్ మంత్రులు అప్పుడే విడుదల చేయబడ్డారు

అల్జీరియా, ఫ్రెంచి ప్రజల నిజమైన మిత్రులందరూ యుద్ధ విరమణను హర్షించక మానరు. అయినప్పటికీ ఒడంబడిక జరిగినంత మాత్రంతో శాంతి యేర్పడుతుందనుకోగూడదు. ఓ.ఏ.ఎస్. దౌర్జన్య సంస్థ యుద్ధ విరమణను వమ్ము చేయటానికి దాని శాయశక్తులు ప్రయత్నిస్తున్నది. ఈ బందిపోట్లు, అప్పుడే అల్జీరియాపైన ఫ్రెంచి సర్వ సత్తాధికారాన్ని ఇక ముందు కూడా అలానే ఉండాలని ప్రయత్నిస్తున్న మాజీ జనరల్ సలాన్ నాయకత్వంలో "తాత్కాలిక కేంద్ర అధికార సంఘాన్ని" స్థాపించింది. వీరు యుద్ధ విరమణ వార్త వినగానే అల్జీర్స్, ఒరాన్‌లలో తుపాకులుపులు ప్రారంభించారు శాంతికి ఓ.ఏ.ఎస్. కలిగిస్తున్న ప్రమాదాన్ని తక్కువగా అంచనా వేయకూడదు ఈ దౌర్జన్యాలను అంతమొందించి, అల్జీరియాలో శాంతి భద్రతలను కాపాడడానికి ఫ్రెంచి ప్రభుత్వమూ అల్జీరియాలోని తాత్కాలిక పరిపాలనా సంఘము గట్టి చర్యలు తీసుకోవటం యెంతయినా అవసరం. అలా జరుగక పోయినట్లయితే ఒడంబడికలు చిత్తు కాగితాలుగా మారుతాయి.

అంతర్జాతీయ ప్రాముఖ్యం

అల్జీరియా అంతర్జాతీయ యుద్ధం అంతకాంచాలన్నది అల్జీరియా. ఫ్రాన్సులకు మాత్రమే సంబంధించిన విషయం కాదు. ఇది గొప్ప అంతర్జాతీయ ప్రాముఖ్యాన్ని కలిగి ఉన్నది' సోవియట్ ప్రభుత్వాధినేత ఎన్. ఎస్. కృష్చేవ్ అల్జీరియా రిపబ్లిక్ తాత్కాలిక ప్రభుత్వాధ్యక్షుడు ఫెర్ ఫెర్హాత్ అబ్బాస్‌కు పంపిన సందేశంలో అల్జీరియా ప్రజలు వలస పెత్తందార్లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటాన్ని కొనసాగించటం ద్వారా వలస పెత్తందారీ విధానం రద్దుకు గొప్పగా దోహదం చేసారని పేర్కొన్నారు. అల్జీరియా ప్రజల వీరోచిత పోరాటం అంతర్జాతీయ అభివృద్ధి నిరోధక శక్తులపైన పెద్ద దెబ్బ తీసింది

అల్జీరియా ప్రజలు తమ స్వేచ్ఛ స్వాతంత్ర్యాల కోసం జరుపుతూ వచ్చిన పోరాటాన్ని సోవియట్ ప్రజలు అభిశ్రద్ధగా వీక్షిస్తూ వచ్చారు ఇప్పుడు అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని సోవియట్ ప్రభుత్వం సాధికారంగా గుర్తించి, దానితో దౌత్యసంబంధాలను స్థాపించుకొన బోతున్నది.

శాంతిని నమ్ము చేయటానికి ప్రయత్నిస్తున్న ఫాసిస్టు శక్తుల ప్రయత్నాలన్నీ విఫలంకాగలవని మేము ఆశిస్తున్నాము.

అర్జెంటినా నూతన మంత్రి వర్గం

సైనికరాజుల మంత్రులను విరమిస్తూ అధ్యక్షుని ప్రకటన

బ్యూనోస్ ఐర్స్, ఏప్రిల్ 3

అర్జెంటినా నూతన అధ్యక్షుడు జోసిమారిగైడో తనకొత్త మంత్రి వర్గంలో సైనిక శాఖలకు చెందిన ముగ్గురు మంత్రులను నిన్న నియమించారు.

జనరల్ మారినో బార్టలోమే కారేరాస్ యుద్ధశాఖ మంత్రిగాను వైస్ అడ్మిరల్ గాస్టిన్ క్లెమోటి నౌకాదళ మంత్రి, గాను జనరల్ ఆర్టోజాస్ పిల్యేరా వైమానికదళ మంత్రిగాను నియమిత్తులైనారు.

హైదరాబాదు, ఏప్రిల్ 2

పర్కర్ నగర్ లో వైద్యమరికస్కూలుకు 6000 రూపాయల విలువగల ఫర్నిచర్ ఇవ్వబడింది. ఈ ఫర్నిచర్‌కు అవసరమైన మొత్తాన్ని స్థానిక మహిళా సమితి వారు విరాళంగా ఇచ్చారు.

గుజరాత్ ఉపఎన్నికల్లో తీవ్రమైన పోటీ

రాజకోట,

భువనగిరి సినిమా థియేటర్‌పై విద్యార్థుల దాడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3

నల్గొండ జిల్లా భువనగిరిలో గత శనివారం సుమారు 400 మంది విద్యార్థులు స్థానిక సినిమా థియేటరుపై దాడి జరిపిన సందర్భంలో నలుగురు గాయపడ్డారు. థియేటరు సొమ్ము కూడా కొంత నష్టమైనది.

సినిమా టికెట్లను కన్సెషన్ రేట్లకు యివ్వడానికి యజమానులు నిరాకరించిన కారణంగా విద్యార్థులు థియేటరుపై దాడి జరిపారు.

ఈ సందర్భంలో విద్యార్థి సంఘ అధ్యక్షునితో సహా 16 మందిని అరెస్టు చేసినట్టు ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి వార్త అందినది.

గత శనివారం సాయంత్రం సుమారు 400మంది విద్యార్థులు స్థానిక సినిమా థియేటరువద్ద గుమికూడి టికెట్లను "కన్సెషన్" రేట్లకు ఇవ్వవలసిందిగా కోరారు. యజమాని నిరాకరించడంతో విద్యార్థులు రెచ్చిపోయి థియేటరు తలుపులను, కిటికీలను పగులగొట్టారు. తెరను చించివేశారు. థియేటరుపై రాళ్ళురువ్వారు. మేనేజరు మరిద్దరు గేటుకీపర్లపై అఘాయిత్యానికి తలపడ్డారు. వారికి స్వల్పగాయాలు తగిలాయి. వెంటనే పోలీసులు అక్కడికి వచ్చి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

ఖాదీ సిల్కు, ఖాదీ ఉన్ని బట్టల రిబేటు

హైదరాబాద్, ఏప్రిల్ 3

బొంబాయిలోని అఖిలభారత ఖాదీ, పరిశ్రమల కమిషన్ తమ రిబేటు గ్రామీణ పద్ధతిని ఈ క్రింది విధంగా సవరించింది. ఈ కొత్త విధానం ఏప్రిల్ 1వ తేదినుంచి అమలులోకి వచ్చింది.

1. అన్నిరకాల ఖాదీసిల్కువస్త్రాలు, కుంబళ్లు, శాలువాలతో సహా అన్నిరకాల ఖాదీ అన్నిరకాల వస్త్రాలకు 10 శాతం రిబేటు ఇస్తారు. అయితే ఈ రిబేటు పాష్మినా వస్తువులకు - అవి అసలు పాష్మినా లేక సిల్కు,నూలుతో తయారైనవైనా వర్తించదు.

2. సిల్కు,ఉన్ని లేక నూలు,ఉన్నితో కలిసి తయారైన రెడిమేడ్ బట్టలకు 10శాతం రిబేటు.

బొంబాయిలోని ఖాదీ కమిషన్ ధృవీకరణ సంఘం నిబంధనలకు లోబడి తయారైన ఖాదీ వస్త్రాలకు మాత్రమే ఈ రిబేటు ఇస్తారు.

లలిత సంగీతపు పోటీ

వసంత నవరాత్రోత్సవ సందర్భంలో

హైదరాబాద్, ఏప్రిల్ 3

6-4-1962 తేదీనుండి శ్రీ రామ్ నగర్, రైఫిల్ రేంజి, శికింద్రాబాదులో జరుపబడు వసంత నవరాత్రోత్సవ సందర్భంలో శ్రీ సీతారామ భక్త సమాజమువారు (రైఫిల్ రేంజి) లలిత సంగీతపు (లైట్ మ్యూజిక్) పోటీ జరుప నిశ్చయించినారు. దరఖాస్తు ఫారములు కార్యదర్శివద్ద ఉచితముగా లభించును. స్త్రీ పురుషులందరికి ప్రవేశముకలదు. ప్రవేశరుసుము 50 న.పై. లు మాత్రమే పోటీ 13-4-62 తేదీన సాయంత్రము 6 గంటలకు ప్రారంభమగును. దరఖాస్తులు 10-4-62 తేదీ రాత్రి 9 గంటల వరకు తీసుకోబడును పోటీ నిబంధనలు పై రాశార్యదర్శివద్ద పొందవచ్చును. రెండు బహుమానములీయబడును.

గ్రామీణ రేడియో గోష్ఠికి బహుమతి

హైదరాబాద్, ఏప్రిల్ 3

పల్లెలలో గ్రామీణ గోష్ఠులపట్ల ఉత్సాహాన్ని పెంపొందించే ఉద్దేశంతో ఒకమంచి గోష్ఠికి బహుమతి నిస్తారు నల్గొండ జిల్లా సూర్యాపేట తాలూకా పిల్లలమర్రి గోష్ఠిని 1960-61 సంవత్సరానికి ఉత్తమమైనదిగా నిర్ణయించారు ఈ గోష్ఠికి హైదరాబాదు ఆకాశవాణి కేంద్రంవారు రూ. 300ల విలువగల బహుమతి నిస్తారు ఈ బహుమతి ప్రదానోత్సవం ఏప్రిల్ 7వ తేదీన హైదరాబాదు జూబ్లీహాలులో జరుగుతుంది. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి బహుమతి ప్రధానం చేస్తారు.

ఆకాశవాణి నిర్ణయించిన కొన్ని గ్రామాలలో గ్రామీణ రేడియో గోష్ఠులు శ్రవణ, చర్చావేదికా పద్ధతులుగాను కార్యాచరణ బృందాలుగాను ఉంటున్నాయ్ వీరికై ఆకాశవాణి కొన్ని ప్రత్యేక కార్యక్రమాలను ప్రసారం చేస్తున్నది. వీటిని 1959 నవంబర్ 17వ తేదీన ప్రారంభించారు. ఈ గోష్ఠి 15నుంచి 20మంది సభ్యులవరకు వుండే ఒక క్లబ్బువంటిది. ఈ సభ్యులు ప్రత్యేక ప్రసారాలను విని, అప్పుడప్పుడూ కార్యక్రమాలలోని సూచనలను గురించి చర్చించి ఆ సూచనలను తమతమ గ్రామాలలో వీలైనప్పుడు అమలుజరుపుతారు ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో 112 గ్రామీణ రేడియో గోష్ఠులున్నవి.

నాల్గవ టెస్టుకు భారత వెస్ట్ ఇండీస్ క్రికెట్ జట్టులు

పోర్ట్ ఆఫ్ స్పెయిన్ (ట్రినిడాడ్), ఏప్రిల్ 3

బుధవారం నాడు ఇక్కడ ప్రారంభం కానున్న నాల్గవ క్రికెట్ టెస్టులో ఈ దిగువ ఆటగాళ్ళు పాల్గొంటారు.

వెస్ట్ ఇండీస్ జట్టు ఎఫ్. ఎమ్. వోరెల్ (కెప్టెన్) సీ సీ హంట్, ఇ. మెక్ మోరిస్, ఆర్. కన్హాయి, జి. సోబర్స్, ఎస్. నర్స్, డబ్ల్యు. రాడ్రిగ్, ఐ. మెండోన్సా, డబ్ల్యు. హాల్, ఎల్. గిబ్స్, స్టెయర్స్, జె. ఎస్. సాలమన్ (12వ ఆటగాడు).

దిట్ట అయిన బ్యాట్స్‌మన్ తొలి సారిగా టెస్ట్ మ్యాచ్‌లో పాల్గొంటున్నాడు.

భారత జట్టు: వనాడీ నవాబ్ (కెప్టెన్), వి. మెహ్రా, డి. ఎస్. పడ్గేశాయ్, ఆర్. ఎస్. సూర్తి, వి. ఎల్. మంజ్రేకర్, పి.ఆర్. ఉమ్రిగర్, పి జి లోర్డే, ఎమ్.ఎల్. జైసింహ, ఎ. ఎస్. దురాని, ఆర్. జి. నడ్కర్ణి, బి. కె కుందరం, ఇ.ఎ.ఎస్. ప్రసన్న (12వ ఆటగాడు)

మలయాలో ఆలిండియా రేడియో వినే సౌకర్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

మలయా భాష కార్యక్రమాలను మలయా వానులో న్యూఢిల్లీ కేంద్రం నుంచి ఆలిండియా రేడియో రేడియో ద్వారా త్వరలోనే వినగలుతారు. యిక్కడ విదేశ సర్వీసుల్లో భాగంగా ఒక ప్రత్యేక మలయా విభాగం యేర్పాటుచెయ్యబడనున్నది యీవిభాగం మామూలుగా వార్తల్ని, సంగీతాన్ని, ఉపన్యాసాలను మలయా భాషలో ప్రసారం చేస్తుంది. మలయా భాషలో మాట్లాడే వారిని మలయా నుంచి సీసు కొస్తారు యిలాంటి విభాగం థయ్ భాషలో ఉరేడియో థాయ్‌లాండ్ కోసం తరవాత యేర్పాటు చేస్తారు.

బాలికోన్నత పాఠశాలలో చోరీ ప్రయత్నం

వనపర్తిలో సంఘటన

వనపర్తి ఏప్రిల్ 3

ఇటీవల ఒకరోజు రాత్రి సమయంలో గుర్తు తెలియని దొంగలెవరూ వనపర్తి జిల్లా పరిషత్తు బాలికోన్నత పాఠశాల ఆఫీసు గదిలో బొరబడి తాళాలు పగులగొట్టి దొంగతనం చేయటానికి ప్రయత్నించినట్లు తెలుస్తున్నది.

లోపలవారు తమ పనిలో నిమగ్నులయి ఉండగా పాఠశాలకు దాపల ఉండే వ్యక్తి వచ్చేవరకు ఆ అలికిడికి తప్పించుకొని పోయారు. కానివారు అక్కడ ఒక దోవతి చిన్న ఇనపశీలను వదిలి వెళ్ళారు.

ఈ విషయం తెలియగానే వనపర్తి పోలీసు సబ్‌ఇన్స్పెక్టర్ ఆ ప్రాంతానికి వెళ్లి పరిశీలించారు. అక్కడ దొరికిన ఇనపశీల మీద అల్మారాలమీద ఉన్న వేలు ముద్రలను పాఠశాలలో పని చేస్తున్న కొందరు ఉపాధ్యాయుల వేలి ముద్రలను పరిశీలనకై వేలి ముద్రల నిపుణుని వద్దకు పోలీసులు పంపించారు దర్యాప్తు యింకా జరుగుతున్నది.

గూడ్సు బండిపై దుండగుల దాడి

గుంటూరు స్టేషన్ సమీపంలో సంఘటన

హైదరాబాద్, ఏప్రిల్ 3

గత శనివారం వేకువ జామున 40 మంది దుండగులు గుంటూరు స్టేషన్ సమీపంలో గూడ్సు బండిని ఆపివేసి, బియ్యం ఉన్న వాగన్లను పగులగొట్టడానికి ప్రయత్నించారని రైల్వే రక్షకదళ ప్రకటన కర్త ఒకరు తెలిపారు.

గూడ్సు రైలువెంటఉన్న రక్షక దళంలో ఒకరు ఆదుండగులపై కాల్పులు జరిపి చెదరగొట్టారు. అయితే వారిలో ఎవ్వరికీ గాయాలుకూడా తగులలేదు.

పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

బాల సాహిత్యానికి ప్రభుత్వ బహుమతులు

హైదరాబాదు, ఏప్రిల్ 3

"బాల సాహిత్యానికి ప్రోత్సాహం" అనే పథకం క్రింద భారత ప్రభుత్వం. ప్రాంతీయ భాషలలో ఉత్తమ గ్రంథాల రచయితలకు బహుమతులు ఇస్తున్నది, పిల్లల కొరకు ఉత్తమమైన పుస్తకాల రచనను ప్రోత్సహించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం భారత ప్రభుత్వపు బహుమతి పథకానికి తోడుగా, భారత ప్రభుత్వ బహుమతులు పొందే గ్రంథాల తరువాత క్రమంలోని రెండు ఉత్తమ గ్రంథాల రచయితలకు తలరూ 500ల చొప్పున బహూకరించడానికి నిశ్చయించింది.

దీని ననుసరించి, ఏడవ బహుమతి పోటీ సందర్భంగా, బాలల నిమిత్తం ఉత్తమమైన పుస్తకాలను వెలువరించి నందుకు యీ రింద పేర్కొన్న ప్రచురణకర్త, గ్రంథకర్తలకు రాష్ట్ర ప్రభుత్వం చెరి రూ 500 ల బహుమతి నిమంజూరు చేసింది

ఈ క్రింది వారికి బహుమతులు వచ్చాయి

1. మెకన్స్ ఓరియంట్ లాంగ్మెన్స్ లిమిటెడు మద్రాసు

శ్రీ వారిదాసి పత్తనారాయణ మూర్తి అమలాపురం

బురిండ ప్రధానిని హత్యచేశారనేనేరంపై ముగ్గురికి మరణశిక్ష

ఉసుంబూరా, ఏప్రిల్ 3

గత అక్టోబర్ నెలలో బురిండి ప్రధానిలా యీ రాగాబోర్‌ను హత్య చేశారనే నేరంపై నేడిక్కడ ముగ్గురికి మరణశిక్ష మిగిలిన వారికి దీర్ఘ కాలిక కారాగార శిక్ష విధిస్తూ తీర్పునెచ్చారు

హత్యకుడైన నేరస్థుడు డాలిమాజి దేశీయాంగ మంత్రిని, హత్యచేశారని ఇద్దరికి మరణశిక్ష విధించారు

బురుండి డెమోక్రాటిక్ క్రిస్టియన్ పార్టి మాజీ అధ్యక్షుడు జోసెఫ్ బిరోదికి యావజ్జీవ కారాగార శిక్ష విధించారు.

1961-62 లో భారత రైల్వేలు

రైల్వే మంత్రిత్వశాఖచే చిన్నపుస్తకం ప్రచురణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

భారత రైల్వేలద్వారా సరుకుల రవాణా 1950-51 లో కంటె 1960-61 లో దాదాపు నూరు శాతం పెరిగిందని కేంద్ర రైల్వే మంత్రిత్వశాఖ కొత్తగా ప్రచురించిన "1961 లో భారత రైల్వేలు" అనే చిన్నపుస్తకంలో తెలియచేయబడింది. ఈ పుస్తకంలో 1961 ఆర్థిక సంవత్సరంలో భారత రైల్వేలు నిర్వహించిన వివిధ కార్యక్రమాలను గురించి సంగ్రహంగా అందరికి అర్థమయ్యే విధంగా వివరించబడింది.

ఈ పుస్తకం కావలసినవారు ప్రభుత్వ ప్రచురణశాఖ మేనేజరు ఢిల్లీకి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

సింధుజలాల కమీషన్

త్వరలోనే పర్యటన ప్రారంభం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

సింధులోయనదీజలాల శాశ్వత కమీషన్ వచ్చేనెల మధ్యనుండి పర్యటనను ప్రారంభించి పాకిస్తాన్ భారతదేశాలలో సింధులోయ నదులను పరిశీలిస్తారు. మూడురోజులనుండి కమీషన్ యిక్కడ జరుపుతున్న సమావేశం ఈ రోజుతో అంతమయింది

1910సంవత్సరం సింధుజలాల ఒడంబడికను గురించి పర్యటన నిర్వహించే విషయంలో ఉభయ కమీషనర్లు సమర్పించిన సమాచారం గురించితుడా ఈ కమిషను చర్చించిందని చెప్పబడుతున్నది.

ఈ విషయంలో అందుబాటులో ఉన్న మరికొంత సమాచారాన్ని స్వీకరించి ఒక కార్యక్రమాన్ని రూపొందించుకునేందుకు మే నెల మొదటిభాగంలో కమీషన్ పాకిస్తాన్‌లో ఒక సమావేశాన్ని జరుపుతుంది.

నిర్వహించ బడుతున్న పర్యటన కొంతకాలం భారతదేశంలో, మరికొంతకాలం పాకిస్తాన్‌లో స్వల్ప ఆలస్యంతో వెనువెంట జరుగుతుందని కూడా తెలుస్తున్నది (పి. టి. ఐ)

పరిశ్రమలమంత్రి పర్యటన

హైదరాబాదు, ఏప్రిల్ 3

లఘుపరిశ్రమల మంత్రి డాక్టర్ ఎం యస్ లక్ష్మీనరసయ్య ఏప్రిల్ 7 వ తేదీన మధ్యాహ్నం 3 గం. లకు అల్వాలలో బయలుదేరి శంకరపల్లికి వెళ్ళి అదేరోజు రాత్రి 10-15 గం. లకు అల్వాలకు చేరుకొంటారు.

లఘు పరిశ్రమలకు అంతర్జాతీయ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ ఏప్రిల్ 3

లఘు పరిశ్రమలకై అంతర్జాతీయ ప్రణాళికా బృందాన్ని ఒక దానిని నియమించినట్టు కేంద్ర పారిశ్రామిక శాఖామంత్రి శ్రీ మనూభాయ్ షా నేడిక్కడ ప్రకటించారు.

వివిధశాలలలోని ప్రఖ్యాత ఆర్థికశాస్త్రవేత్తలు 6 మంది ఈ బృందంలో సభ్యులుగా ఉంటారు. ఈ బృంద పర్యటను ఫోర్డు సంస్థ ఏర్పాటు చేసింది.

ఇదే విధమైన మరొక బృందాన్ని కూడా ఏర్పాటు చేశారు. డాక్టర్ పి. ఎస్. లోక సాథన్ నాయకత్వాన ఏర్పడిన ఈ బృందంలో భారత ప్రభుత్వ అధికారులు, ఆర్థిక శాస్త్ర వేత్తలు సభ్యులుగా ఉంటారు.

ఈ ప్రణాళికా బృందం లఘు పరిశ్రమల అభివృద్ధి పథకాలను పరిశీలించి, అభివృద్ధి సమీక్షించి సూచనలు చేస్తుంది ఈ సూచనల మేరకు ప్రభుత్వం లఘు పరిశ్రమలను శీఘ్ర గతిని వృద్ధిఅభివరచడానికి కృషి చేస్తుందని శ్రీషా లఘు పరిశ్రమల మండలి అఖరు రోజు సమావేశంలో ప్రసంగిస్తూ తెలిపారు

లఘు పరిశ్రమలకు ముడిపదార్థాల సరఫరా విషయమై మండలి అధికంగా చర్చించింది. ఈ పరిశ్రమలకు ఋణ సౌకర్యాలను విస్తృత పరచాలని ఈ విషయాలను చర్చించేందుకు మండలి ప్రతినిధుల షెడ్యూల్ బ్యాంకుల ప్రతినిధుల సమావేశాన్ని సాధ్యమైనంత త్వరలో ఏర్పాటు చెయాలని మండలి కోరింది.

ఎగిరే రాకెట్లను ధ్వంసం చేయడం

మాస్కో, ఏప్రిల్ 3

సోవియట్ శాస్త్ర వేత్తలూ ఇంజనీర్లు ఒక క్లిష్టమైన సమస్యను జయప్రదంగా పరిష్కరించారని కల్ నల్ మార్క్స్‌మోవ్ "ఇజ్వెస్తియా" అది వారపు సంచికలో వ్రాశారు.

ఎగురుతున్న రాకెట్లను ధ్వంసంచేసే సమస్యనుసోవియట్ దేశం జయప్రదంగా పరిష్కరించిందని సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభలో సోవియట్ రక్షణమంత్రి మార్షల్ మలినోవ్‌స్కి చేసిన పరికటనను పేర్కొంటూ కలనల్ మార్క్సిమోల్ యీసమస్య పరిష్కారం కావడమంటే సోవియట్ దేశంలో పదికూడా దురాక్రమణదాడుల ఆధునిక ఆయుధాలకు అందదన్నమాట అని వ్రాశారు.

ఈ సమస్యప్రపంచంలో యింకెక్కడా పూర్తిగా పరిష్కరించబడలేదు అమెరికాలోతప్ప యింకే పెట్టుబడిదారీ దేశంలోనూయీసమస్యాపరిష్కారానికి ప్రయత్నంకూడా జరగలేదు.

రాకెట్లను ఎదుర్కొనే "పైక్ బౌయస్" అనే అమెరికన్ రాకెట్ పరీక్షించ బడుతున్నదనీ. పరీక్షలు జయప్రదమైనట్లయితే, 1963—64 లో సాయుధ బలాలు దానిని ఆమోదింపవచ్చునని యీవ్యాసకర్త తెలియజేశారు

చంద్రగ్రహోపరిభాగం సోవియట్ పరిశోధనలు

మాస్కో, ఏప్రిల్ 3

చంద్రగ్రహో పరిభాగాల భూమి మీద లభించే పూమిస్ అనే రాయి నిపోలి (లావావల్ల ఏర్పడిన ఒకరకం గుల్లరాయి) వున్నదని పరిశోధనల వల్ల తెలిసిందని అలెగ్జాండర్ మార్కోవ్ అనే సోవియట్ శాస్త్రవేత్త తెలియజేశారు.

థేర్మో-ఎలక్ట్రిక్ పాధినాల సాయంతో చంద్రగ్రహో పరితలం మీద 40 సెంటి మీటర్ల లోతువరకూ మాత్రమే త్రవ్వి చూడడం సాధ్యమవుతుంది. అటువంటి పొరవున్నదని. దాని సాంద్రత బహుతక్కువని పరిశోధనల వల్ల తేలింది చంద్రగ్రహంపై కొన్ని చోట్ల పలచటి ధూళిపొరవున్నది.

పుల్కొవో అబ్జర్వేటరీ శాస్త్రజ్ఞులు చంద్రుని వెనుకభాగపు ఫ్యూవును తయారు చేశారనీ, అందులోగల వివరాలు ప్రామాణికమైనవనీ యీ శాస్త్రవేత్త తెలియ జేశారు

విశాఖపట్నంలో దుకాణాల మూసివేత

కిలో ఆహారపదార్థాల

పిల్లియదారులపై ఉద్యమం

ప్రారంభించినందుకు నిరసనగా

హైదరాబాద్, ఏప్రిల్ 3

కిలో ఆహారపదార్థాలను విక్రయించేదుకాణాల దారులపై ముసిసిపాలిటీ ఉద్యమం ప్రారంభించినందుకు నిరసనగా విశాఖపట్నంలోని చిన్న దుకాణాలన్నీ మూసివేశారు.

వర్తక సంఘ ఆదేశంపై దుకాణదారులు హర్తాల్ కూడా జరుపుతున్నట్టు ఇక్కడికి వార్త అందింది.

1960-61 లో రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధి

ఆశించిన స్థాయిని అందుకోలేదని

పాలనా నివేదికలో వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 3

రాష్ట్రంలో పారిశ్రామిక రంగంలో జరిగిన అభివృద్ధి ఆశించిన స్థాయిని అందుకోలేక పోయిందని 1960-61 వరి పాలనా నివేదికలో వివరించ బడినది.

ఈ నివేదికను యిటీవలే విడుదల చేశారు

ఈ నివేదికలో ఇలా ఉన్నది.

ముఖ్యంగా భారీ పరిశ్రమలలోను, మధ్య తరగతి పరిశ్రమలలోను ఆశించినంత అభివృద్ధి జరుగలేదు. రెండవ ప్రణాళికలో ఈ పరిశ్రమల అభివృద్ధికి కేటాయించిన మొత్తంలో 37 శాతం మాత్రమే ఖర్చయింది. విదేశ మారక ద్రవ్య ఇబ్బందుల వల్ల ఆంధ్ర పేపరు మిల్లు విస్తృత కార్యక్రమం పూర్తి కాలేదు.

కొత్తగా భారీ పరిశ్రమలను రాష్ట్రంలో స్థాపించక పోయినా, సింగరేణిగనులను విస్తృత పరచడంలో కొంత అభివృద్ధి సాధించింది. రాష్ట్రంలో సమగ్రమైన పారిశ్రామికాభివృద్ధి ధ్యేయంతో పారిశ్రామిక అభివృద్ధి సంస్థను లఘు పరిశ్రమల అభివృద్ధి మండలిని, గనుల మండలిని ఏర్పాటు చేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ కృషి ఫలితంగా "సింథటిక్ డ్రగ్" ఫ్యాక్టరీని. భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీలో ఒక విభాగాన్ని రాష్ట్రం నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించింది. రష్యా సహాయంతో 14 కోట్ల పెట్టుబడితో స్థాపించనున్న సింథటిక్ డ్రగ్ ఫ్యాక్టరీ 2500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది. 60 కోట్ల పెట్టుబడితో నిర్మించనున్న భారీ విద్యుత్పరికరాల ఫ్యాక్టరీ 20 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుంది.

దక్షిణధృవంలో అతిశీతల వాతావరణం

మాస్కో, ఏప్రిల్ 3

శీతకాలంలో ఉష్ణోగ్రత జీరోకుదిగువన 90 డిగ్రీల సెంటిగ్రేడ్‌కు పడిపోయే ప్రదేశ మొకటి దక్షిణ ధృవమండలంలో వున్నదని ఇటీవల దక్షిణ ధృవ పరిశోధనా యాత్ర చేసివచ్చిన ఒక సోవియట్ శాస్త్రజ్ఞుడు వాసిలీస్లోవ్ ఒక విలేఖరికి తెలియజేశారు.

ప్రపంచమంతటిలోకి కనినఉష్ణోగ్రత 88.3 డిగ్రీల సెంటిగ్రేడ్, 1960 లో దక్షిణ ధృవమండలంలో సోవియట్ ఓస్టోక్ పరిశోధనాకేంద్రంలో రికార్డు చేయబడింది. ఇప్పుడుచూసిన అతిశీతల ప్రదేశం 4000 మీటర్లఎత్తున సోవియట్ పరిశోధనాకేంద్రానికి 700-800 కిలోమీటర్ల దూరానవున్నది.

"ఐ. ఎల్ -14" విమానంలో అమర్చబడిన ప్రత్యేకపరికరాల సాయంతో యీ వివరాలు సేకరించబడ్డాయి.విమానంలోనుండి దక్షిణ ధృవప్రాంతంలో యిటువంటి పరిశీలనజరగడం యిదే తొలిసారి.

అక్కడి మంచుకు ప్రత్యేకమైన లక్షణాలున్నాయి. వగటిపూట అది సూర్యరశ్మిలో 98 శాతం పెనక్కు త్రిప్పివేసి, బహుతొద్ది వేడిమి నిమాత్రమే స్వీకరిస్తున్నది. రాత్రిపూట అది బాగా స్వీకరించిన వేడిమి నంతటినీ కోల్పోతుంది

దక్షిణ ధృవమండల మధ్యప్రాంతంలో వాతావరణంనుండి వేడిమి ఎగిరిన బహుస్వల్పం. అందుకనే, దక్షిణ ధృవంలో ఉష్ణోగ్రత అంత తక్కువ. అందుకనే ప్రపంచ మంతటిలో అది అతిశీతల మండలం.

శ్రీమతి జ్ఞానకుమారి హెడా రాజీనామా ఆమోదం

కస్తూరిభాగాంధీ జాతీయస్మారక నిధి సంఘం అధ్యక్షపదవికి

హైదరాబాద్, ఏప్రిల్ 3

కస్తూరిభాగాంధీ జాతీయ స్మారక నిధి సంఘం కార్యనిర్వాహక వర్గంవారు హైదరాబాదుశాఖ అధ్యక్ష పదవికి శ్రీమతి జ్ఞానకుమారి హెడా సమర్పించిన రాజీనామాను ఆమోదించారు

ఈ సందర్భంలో సంస్థకు శ్రీమతి జ్ఞానకుమారి హెడా చేసిన సేవను ప్రశంసించారు (ఏ. ఎస్. ఎస్)

సెంటల్ సెక్రటేరియట్ సర్వీసు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

ఈ కేంద్ర శాఖలో వున్న మూడింటిలోను కూడా సెన్ ఆఫీసరు వరకూను ఆయా ఉద్యోగుల మీది అజమాయిషి యికనుంచి దేశీయాంగ మంత్రిత్వశాఖ కాక కేంద్ర ప్రభుత్వపు ఆయా విభాగ మంత్రిత్వశాఖలకే విడిచిపెట్టాలని నిర్ణయించారు.

ఈ నివేదిక కాలంలో పోటీ పరీక్ష ఫలితంగా పద్దెనిమిదిమంది అభ్యర్థుల్ని సెక్షన్ ఆఫీసర్లుగా నియమికచారు. 1961-62 వ సంవత్సరంలో అసిస్టెంట్లకి పోటీపరీక్ష జరగలేదు. 1962 లో నూరుమంది అసిస్టెంట్ల కోసం పరీక్ష పెడతారు. తాత్కాలిక స్థానాలు భర్తీ చేయడానికి 1961 లో యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లోయర్ డివిజన్ గుమాస్తాల కోసం పరీక్ష పెట్టారు.

పోలీసుశాఖ, జైళ్లు

ఢిల్లీ ఏప్రిల్ 3

కేంద్ర రైలుముద్రలశాఖ, కేంద్ర గూఢచారుల శిక్షణ సంస్థ సమీక్షా కాలంలో ఉత్తమంగా విధులను నిర్వహించాయి.

కేంద్ర డిటెన్షన్ శిక్షణ సంస్థలో యింతవరకూ 268 మంది రాష్ట్ర పోలీసు ఉద్యోగులకూ, ముగ్గురు విదేశీయులకూ శిక్షణ యిచ్చారు 1961 నవంబరులో యీ సంస్థలో పదవీబ్బందానికి శిక్షణప్రారంభించారు, ఆ బృందంలో వివిధ రాష్ట్రాలనుంచి వచ్చిన 30 మంది పోలీసు ఉద్యోగులున్నారు. కేంద్ర రైలు ముద్రల శాస్త్ర పరిశోధనాలయంలో పరిజ్ఞానార్థం 1961 డిసెంబరు 15 వరకూ 3,030 రైలుముద్రల వ్రతులు వచ్చాయి. రాష్ట్రాలలోని రైలుముద్రల పరిశోధనాలయాలలో పనిచేసే ఆరుగురు ఆఫీసర్లు ఈ కేంద్ర పరిశోధనాలయంలో యింత వరకూ శిక్షణ పొందారు.

పోలీసు సిబ్బంది గృహనిర్మాణ పథకాలకై వివిధ రాష్ట్రాలకు యింతవరకూ మొత్తం రూ. 15,29,13,988 అప్పుగా యిచ్చారు.

దేశీయాంగ మంత్రిత్వ శాఖ వార్షిక నివేదిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

దేశవ్యాప్తంగా మూడు అఖిలభారత ఉద్యోగ శాఖలు నెలకొల్పడానికి కేంద్ర దేశీయాంగ మంత్రిత్వశాఖ అవసరచర్యలు తీసుకుంటున్నట్లు ఆ శాఖ వార్షిక నివేదిక ద్వారా తెలుస్తోంది. అఖిల భారత ఇంజనీర్ల సర్వీసు, అఖిల భారత అటవీ నిర్వాహక శాఖ, అఖిల భారత వైద్య ఆరోగ్య శాఖ అన్న యీ మూడు శాఖలు ఏర్పరచాలని సంకల్పం, నిరుడు జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రుల సమావేశం సూత్రప్రాయంగా ఇందుకు అమోదం తెలిపింది. రాజ్యసభకూడా ఇందుకై ఒక తీర్మానం అమోదించింది.

ఇవిగాక భారత ఆర్థికశాఖ, భారత సంఖ్యా శాస్త్రజ్ఞ శాఖ అంటూ మరొక రెండు కేంద్ర ఉద్యోగశాఖలుకూడా ఏర్పాటుచెయ్యాలని సంకల్పం. మొదటి దానిలో 14 మంత్రిత్వ శాఖలు, రెండో దానిలో 7 శాఖలు చేరి ఉంటవి.

వచ్చే జూన్‌లో కౌన్సిల్ ఎన్నికలు

హైదరాబాదు, ఏప్రిల్ 3

ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు వచ్చే జూన్‌నెలలో ఎన్నికలు జరుగుతాయి. ప్రస్తుత సభ్యులలో కొంతమంది అసెంబ్లీకి ఎన్నికై నందువల్ల నేమి, మరి కొందరు లోక్ సభకు ఎన్నికై నందువల్లనేమి, కౌన్సిల్‌లో ఇప్పటికి 6 స్థానాలు ఖాళీపడ్డాయి,

రాయలసీమ స్థానిక సంస్థల నియోజక వర్గంనుంచి ఎన్నికయిన కౌన్సిల్ సభ్యుడు శ్రీ పై. ఈశ్వరరెడ్డి ఇటీవల ఎన్నికలలో కడపటి నియోజక వర్గంనుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు శ్రీ కొల్లా వెంకయ్యకూడా తెనాలి నియోజక వర్గంనుంచి లోక్ సభకు ఎన్నికయ్యారు. శ్రీయుతులు అప్పదొర, పి. వి. రమణ బి. భావనయ్య, కె వి నారాయణరెడ్డి అసెంబ్లీకి ఎన్నికయ్యారు

కౌన్సిల్ లోని 90 మంది సభ్యులలో మూడవవంతు త్వరలో పదవీ విరమణ చేస్తారు.

ప్రపంచ ఆరోగ్యదిన సందర్భాన బహిరంగసభ

5 వ తేదీన నాంపల్లిలో

హైదరాబాదు ఏప్రిల్ 3

ప్రపంచ ఆరోగ్యదినోత్సవ సందర్భంలో 5 వ తేదీ సాయంత్రం 7 గంటలకు నాంపల్లిలో బహిరంగసభ జరుగుతుంది.

సరోజినీదేవి అస్పత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్వరూప ప్రసంగించిన తరువాత వివిధ వర్గాలకు కూడా ఏర్పాటు చేయబడుతుంది.

సోవియెట్‌లో పరిశ్రమల అభివృద్ధి

మాస్కో, ఏప్రిల్ 3

సోవియట్ దేశంలో భారీ పరిశ్రమలూ, లఘు పరిశ్రమల అభివృద్ధిలో గల వ్యత్యాసం రాబోవు 20 సంవత్సరాలలో చాలమట్టుకు తొలగిపోతుందని ఎకనామిక్ గజిట్ వ్రాస్తున్నది. 1929-1940 దశలో ఉత్పత్తి సాధనాల ఉత్పత్తిలో సగటు వార్షిక పెరుగుదల వినియోగ వస్తువుల ఉత్పత్తి పెరుగుదల కంటె దాదాపు 70 శాతం ఎక్కువ 1961 1908 దశలో యీ వ్యత్యాసం 20 శాతానికి తగ్గించివేయ బడుతుంది.

భారీపరిశ్రమల స్వరూపంలో కొన్ని మార్పులు జరుగుతాయి. లఘుపరిశ్రమలకూ, ఆహార పరిశ్రమలకూ ఉత్పత్తి సాధనాలను తయారుచేసే పరిశ్రమలలో మరింత త్వరితగతిని పెట్టుబడులు పెట్టడం జరుగుతుంది.

విద్యుచ్ఛక్తి ఇంజనీరింగు, రసాయనిక యంత్రనిర్మాణ పరిశ్రమల సత్వరాభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వబడుతుంది

రాబోవు 20ఏండ్ల లోనూ మొత్తం విద్యుచ్ఛక్తిఉత్పత్తిలో పెద్ద విద్యుచ్ఛక్తి కేంద్రాల వాటా ఎక్కువవుతుంది. 1960లో లక్ష కిలోవాట్లూ అంతకు పైగానూ కెపాసిటీగల పెద్దవిద్యుత్ కేంద్రాలు దేశపు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 70శాతం ఉత్పత్తి చేశాయి.

1961 1980లో పెద్దథెర్మల్ విద్యుత్ కేంద్రాలు మొత్తం ఉన్న కెపాసిటీలో 80శాతంవరకూ వుంటాయి.

విద్యుద్ శ్చాదనలో కొత్త పద్ధతులు, ముఖ్యంగా యంత్రాలులేకుండా పని చేయించే పద్ధతులు ఎక్కువగా ప్రయోగించడం జరుగుతుంది. ఉదాహరణకు, మేగ్నటిక్ హైడ్రోడైనమిక్ జనరేటర్ తో థేర్మల్ ఎనర్జీనుండి నూటిగా 50—60 శాతం ఎలెక్ట్రిసిటీ రేటున విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేయవచ్చును.

ఇంజనీరింగు పరిశ్రమలోకూడా పెద్ద మార్పులు వస్తాయి. రాబోవు 20 ఏళ్లలో ఇంజనీరింగు, లోహపరిశ్రమల్లో మొత్తం పుత్పత్తి 10—11 రెట్లూ, ఆటోమేటిక్, సెమీ ఆటోమేటిక్ లైన్ల పుత్ప

వ్యాపార సరళి

కొత్తూరు నీతయ్య గుప్త

ఫోన్ . 4255

100 కిలోగ్రాముల తూకం

మంగళవారం 3-4-1962

సన్నబియ్యం సా.	75-00	95-00
దన్నబియ్యం కా.	64-00	74-00
ముతక బి.	55-50	58-00
అక్కుళ్ళు	58-00	61-00
19 నెం. బి.	57-00	62-00
గోధుమ		
పిఓ నెం. బి.	75-00	80-00
యం 3 కె. బి.	72-00	76-00
మక్కలు బి.	60-00	64-00
జొ. తో.	64-00	68-00
కె. 12.	61-00	63-00
పల్లి కొన్నలు	42-75	47-00
పప్పు ..	88-00	89-50
పత్తి ..	86-50	87-50
పసుపు	116-00	118-00
నెపలు	43-00	48-00
పెద్ద కందులు	41-75	44-50
ఎర్ర కందులు	95-00	97-50
మినుములు	62-00	67-50
పెసగలు	42-00	49-00
ఉలవలు	25-00	26-50
శెనగ	31-00	40-00
పెండ్లి	118-00	176-00
తెంతపండు	95-00	97-00
ఉల్లిగడ్డ	5-50	12-75
గోధుమలు	56-00	64-00
ఎర్ర గోధుమలు	48-00	50-00
గట్టి గోధుమలు	52-00	54-00
జీలుమలు	43-75	45-50
మిర్యాలు	115-00	126-00
అముదాలు	61-00	65-50
పెద్ద ఇలాచీ	95-00	102-00
పసుపు	78-00	88-00
పత్తి గింజలు	32-75	33-00
నూలు 10 కి. గ్రా	—	19-25
పెద్ద కందిపప్పు	87-00	89-00
చిన్న కందిపప్పు	50-00	52-00
పెసర పప్పు	88-00	90-00
పెసర పప్పు	65-00	66-00
శెనగ పప్పు	46-00	51-00
పిండి శెనగ పప్పు	55-00	56-00
అంక పప్పు కొ.	41-00	42-00
ధనియాలు కొ.	65-00	72-00

దేశవాళీ భూమయ్య సారాయిలు

తెండి బంగారం పగల శుద్ధకాటు

సిద్దిపేట్ బజార్

ఫోన్ : 5200

తేనె బంగారం	106-50
కిసాన్ మార్కు విత్తనాలు	120-75
తెండి కిలో	222 50
" 10 గ్రాములు	2-25
పటకరి	95-00

బొంబాయిమార్కెట్

బొంబాయి. ఏప్రిల్ 3

జులియన్ :	
తెండి రెడి	249-85
వాయిదా	248-85
బంగారం రెడి	119-15
వాయిదా	120-45
పటకరి	97-00

ప్రత్తిరెడి (కంటర్ ధర)

బెంగాల్ దేశి	229-00
ధాలేరా	218-00
బరిల్లా మార్పి	229-00
విజయాబోక్	259-00

మానెగింజలు [వాయిదా]

అముదాలు (జూన్)	165-67
నేరు పెసగ (ఎ)	226-62
అవిశె (జూన్)	36-94
ప్రత్తి గింజలు (ఎ)	98-50

దక్షిణాఫ్రికా పట్టణాలకు కొత్త ఆశ

జొహానెస్‌బర్గ్, ఏప్రిల్ 3

22కోట్ల60లక్షలవ్యయంతోనిర్మింపబడ మున్న నీటి పారుదల పథకం ప్రస్తుతం ఎడారిలా ఉండే ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యాన్ని కలిగిస్తూ దక్షిణాఫ్రికాలోని పట్టణాలకు విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తుంది. యీ విషయాన్ని ఇరిగేషన్ మంత్రి పి ఎం.ఎక్స్, లేక్స్ వెల్లడించేశాడు. ఈ పథకంలో ముఖ్యమైన పని అట్లాంటిక్ మహాసముద్రంలోకి వత్రిమరిక్కుగా ప్రవహించే ఆరంజ్ నదికి ఆనకట్ట నిర్మించటం. ఇక్కడ నిలవచెయ్యబడే నీళ్ళు 800 మైళ్లు వెడతాయి. ఈ ఆనకట్ట వద్ద నుంచి నీటిని 51 మైళ్ల దూరంలో ఉండే సొరంగం గుండా సందేస్ నదిలోకి, హిందూమహాసముద్రంలోకి ప్రవహించే ఫిష్ నదిలోకి మరలుస్తారు ఆరంజ్ ఫిష్ నదుల మీద 20 జల విద్యుచ్ఛక్తి కేంద్రాలు నిర్మించి 177,000 కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తారు. ఇందులో 10 శాతం నీటి పారుదలకు, గొట్టాలలో పంపింకి ఉపయోగించబడుతుంది. మిగతాది పట్టణాలకు పరిశ్రమలకు 900 మైళ్ల ప్రదేశానికి అందుబాటులో ఉంటుంది. 80 యేళ్లల్లో 6 దఫాలుగా యీపథకం పని చెస్తుంది.

Printed by K. R. Pattabhiram, B.A. for the Proprietors at the Deccan Chronicle Press, 36, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastri.

నూనె గింజలు [రెడి]

నేరు పెసగ పెద్దవి	45-50
(నిజాం)	46-25
కోరమాండల్	48-50
అవిశె (పెద్దవి)	45-50
.. (చిన్నవి)	34-75
అముదాలు (మచ్చికు).	34-55
.. పెద్దవి)	33-12
నేరు పెసగనూనె రెడి	19-00
అవిశెనూనె రెడి	16-10
అముదం మొదటి	15-10
.. రెండవ	—
కొబ్బరి నూనె	34-25
మిరియాలు	166-00
పాదరసం	2150
కర్పూరం (రెడి)	17-50
లవంగాలు	300-00
రాగిముక్క	506-00
సీసం	184-00

రూపకంపేట హత్యకేసులో ముద్దాయికి శిక్ష రద్దు

హైదరాబాదు ఏప్రిల్ 2

హైదరాబాదు జిల్లా పర్గీ తాలూకా రూపకంపేట గ్రామస్థుడు పెద్ద పావయ్యకు హైదరాబాదు అడిషనల్ సెషన్సు జడ్జి విధించిన యావజ్జీవ కారాగార శిక్షను ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రద్దు చేశారు.

1960 వ సంవత్సరం మార్చి నెల 11 వ తేదీ రాత్రి రూపకంపేటలో పెంటయ్య అనే వ్యక్తిని పెద్దపావయ్య, ఇతరులు ఎనిమిది మందికలసి హత్య చేసినట్లు ఆరోపించడం జరిగింది. తమ ఇంటికి వెళ్ళే దారి గురించి పెద్ద పావయ్య, పెంటయ్య కార్యల మధ్య వచ్చిన వేసీ తీవ్రరూపం దాల్చి నిందితులు పెంటయ్య ఇంటిపై దాడిచేసి అతనిని చంపినట్లు ప్రాసిక్యూషన్‌లో పేర్కొన్నారు.

ఈ కేసును విచారించిన హైదరాబాదు అడిషనల్ సెషన్సు జడ్జి పెద్ద పావయ్యను దోషిగా నిర్ణయించి, తక్కిన ఎనమందుగురు నిందితులను విడుదల చేశారు.

నిందితుడు హైకోర్టుకు అప్పీలు చేసుకొనగా, న్యాయమూర్తులు శ్రీ జగన్మోహనరెడ్డి, శ్రీ నర్సుద్దీన్ అహమ్మద్ పెద్ద పావయ్యకు నిర్దోషిగా ప్రకటించింది కోర్టుతీర్పుతోటి యావజ్జీవ శిక్షను రద్దు చేశారు.

పెంటయ్య మరణానికి నిందితుడే కారకుడని చెప్పేందుకు సాక్ష్యంలో తగిన ఆధారం లేదనీ, పోలీసులు హింసించినందువ నేరాన్ని అంగీకరించాడు కాబట్టి నేరాన్ని అంగీకరిస్తూ చెప్పాడని న్యాయమూర్తులు తీర్పులో పేర్కొన్నారు.

న్యాయవాదులు శ్రీ మిద్దాడుగుర్జర్ అడిషనల్ శ్రీ షేక్ నజీర్ నిందితుని తరపున వాదించారు.

జిల్లా రెవిన్యూ క్రీడోత్సవాలు బహుమతి ప్రదానం

నల్లగొండ, ఏప్రిల్ 3

జిల్లా రెవిన్యూ క్రీడోత్సవాలు ప్రథమ వార్షికోత్సవం జిల్లా కలెక్టరు శ్రీ అల్లాయార్ ఖాన్ చే ప్రారంభోత్సవం చేయబడి, త్రిదం నెల 31వ తేదీతో అఖరయ్యాయి.

నల్లగొండ పోలీసు సూపరింటెండెంటు శ్రీ డబ్ల్యు సుబ్బారావు అధిపత్యమున బహుమతి ప్రదానం జరిగింది శ్రీ సయ్యద్ అబ్బాస్ హుస్సేన్ నాక్వి, రెవిన్యూ డివిజనల్ ఆఫీసరు, అతిథులకు స్వాగతం యిచ్చారు.

అన్యోన్య సహకార భావాన్ని, ఆటల ద్వారా పొందడం జరుగుతుందని అట్టి భావన ఆఫీసు పనులు నిర్వహించడంలో కూడా కలుగుతుందని శ్రీ సుబ్బారావు అన్నారు.

ఆటల స్థాయిని పెంపొందింప చేయడంలో ప్రభుత్వం అనేక సదుపాయాలు కలుగ చేస్తోందనీ, నల్లగొండ జిల్లాలో స్థాయి అభివృద్ధికరంగా వుందని శ్రీ అల్లాయార్ ఖాన్ అన్నారు,

శ్రీమతి ధనలక్ష్మి సుబ్బారావు బహుమానాలను పంచి పెట్టారు. మిరియాలగూడా రెవిన్యూ డివిజను వారికి చాంపియన్ షిప్పు షీల్డు లభించింది.

కలక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ కె. వి కృష్ణరావు అభివందనములు సమర్పించారు

వినోద కార్యక్రమంతో సభ ముగిసింది.

52 మంది కమ్యూనిస్టు గొరిల్లాల హతం

వియత్నామ్ దళాల దాడి

సైగాన్, ఏప్రిల్ 2

సైగాన్‌కు దక్షిణాన 150 మైళ్ల దూరాన గత వారాంతంలో ప్రభుత్వ దళాలు కమ్యూనిస్టు గొరిల్లాలను చుట్టుముట్టి 52 మందిని హతమార్చారని అధికార వియత్నామ్ వార్తా సంస్థ తెల్పినది.

ప్రభుత్వ పక్షానికి ఒక సైనికుడు నష్టమయ్యాడు.

శ్రీరామా అమెచ్యూర్ నాట్యమండలి సమావేశం

(స్వకీయ విలేఖరి)

భద్రాచలం ఏప్రిల్ 3

స్థానిక శ్రీరామా అమెచ్యూర్ నాట్య మండలివారు స్థానిక పత్రికా విలేఖరుల సహకారంతో శ్రీ రామదేవాలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీయం.మాధవరావు గారి అధ్యక్షతన సమావేశమై నాటక కళనుగూర్చి చర్చించిరి శ్రీ వి భగవాన్ రాజు నాట్యమండలి డైరెక్టరు గారి తొలివలుకులతో శ్రీ అప్పారావుగారి అంత్యోపన్యాసంతో సభ ముగిసింది.

యిటీవల ఖమ్మంజిల్లా పరిశాంత నాటక పరిషత్ప్రదర్శనలినయి పోటీలు కెర్ గ్రామంలో జరిగిన సందర్భంలో నాట్యమండలి వారు తృతీయ స్థానాన్ని అలంకరించారు.

సభా ప్రారంభములో శ్రీ జి. జి. యస్. సుందరరావుగారు పోటీల నిర్వహణ నుద్దేశించి మాట్లాడుతూ యీ నాట్యకళా మండలి వారికి పోటీలలో జరిగిన అన్యాయాన్ని ఖండించారు సభీనటుల సామర్థ్యాలను నిర్ణయించేందుకు అనుభవజ్ఞులైన న్యాయాధి పతులను నిర్మించుట నిర్వాహకుల ప్రథమ కర్తవ్యమనినీ అప్పుడు మాత్రమే సరియైన న్యాయం కళాకారులకు చేకూరునని యన్నారు. తదుపరి ప్రముఖ రచయిత శ్రీ చిన్నం మాట్లాడుతూ ప్రతిభావంతి నటుడుగా మారినప్పుడే జీవితరంగంలో తన పాత్రను చక్కగా నిర్వహించగలుగుతూ సమర్థవంతంగా పోషించగలుగుతాడని అన్నారు. అధ్యక్షులు శ్రీ మాధవరావుగారు అందమైన మాటాడుతూ కళాకారులకు నిరాశకు నిస్పృహకు తావుండ కూడదని ఉత్సాహపూరితంగా కళను ఆరాధించిన ప్రతి చిన్న నటుడు గొప్పనటుడుగా తయారవుటకు పనికొ అవకాశాలున్నాయన్నారు ఉత్తమ నటుడుగా ఎన్నికైన శ్రీ అప్పారావుగారిని రజత పతకమును పొందిన శ్రీ ఎ. వి. అర్. రంగారావు గార్లను అభినందించారు.

మలయాలో శిక్షణకు నైజీరియా పోలీసులు

లాగోస్, ఏప్రిల్ 3

శిక్షణ కోసం దూరప్రాచ్యానికి పంపింతబడే పోలీసుల్లో మొదటి బదు గురు కౌలాలంపూర్ కులాగోస్ నువదిలి వెళ్ళారు. వీళ్ళల్లో ముగ్గురు ఉన్నత పోలీసు అధికారులు. యిద్దరు సార్జంట్లు ఉన్నారు వీళ్ళు రెండు నెలలపాటు మలయా పోలీసువారితో కలసి పనిచేసి మొబైల్ అవరేషన్లో శిక్షణ పొందుతారు. మొబైల్ అవరేషన్సులో మలయా పోలీసులకు పోలీసులు భాగమవుతున్నది.

మిర్యాలగూడెంలో పంచాయతీ గోష్ఠి

నల్లగొండ, ఏప్రిల్ 3

మిర్యాలగూడెం డివిజన్ అధికారి, అధికారులు సమావేశమై డివిజన్ స్థాయిలో పంచాయతీ సెక్రటారులను యీ నెల 9 నుండి 12 తరకూ జరపాలని నిర్ణయించారు. రెవిన్యూ డివిజనల్ అధికారు శ్రీ కె. వి. భూపాలరావు అధ్యక్షత వహించారు. ఆ సెమినారులో పంచాయితీ రాజ్యం గూర్చిన అనేక విషయాలు చర్చించబడతాయి.

ఆ సందర్భంలో సెమినారు తోటాటుపారిశ్రామికప్రదర్శనంకూడా ఏర్పాటు చేయాలని నిశ్చయించారు.

పికింద్రా బాడ్‌లోని చాయ్‌సెంటర్ హెడ్‌క్వార్టర్స్ ఏప్రిల్ ఒకటవ తేదీనాడు ఎస్ పార్థసారథి దంపతులు రాష్ట్ర ప్రజారోగ్య శాఖ మంత్రి శ్రీ వై శివరామ ప్రసాద్ కు, మునిసిపల్, గృహ వసతి శాఖల మంత్రి శ్రీ ఆలపాటి వెంకట రామయ్యకు విందు చేసి సప్పుడు తీసిన చిత్రం.

రహస్య సైనికోద్యమ నాయకుని విచారణ

ఈనెల 11నుంచిపారిస్‌లో ప్రారంభంకానున్నట్లు

అధికార ప్రకటన

పారిస్, ఏప్రిల్ 3

శ్వేతజాతి రహస్య సైనికోద్యమ నాయకులలోని ముఖ్యుడు రెండవ జాబితాలోని మాజీ జనరల్ ఎడ్మండ్ జౌహాద్ విచారణ ఈ నెల 11వ తేదీనుంచి ప్రారంభమౌతుందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది.

ఎడ్మండ్ జౌహాద్‌ను ఇటీవలనే బహామాస్‌లో నిర్బంధించారు

జౌహాద్‌ను విచారించే మిలటరీ హైకోర్టుకు సివిలియన్ జడ్జి జాక్వెస్ బ్రాన్లెట్ అధ్యక్షత వహిస్తారు. జాక్వెస్ బ్రాన్లెట్ ఫ్రెంచ్ మిలిటరీ కోర్టు (అప్పీల్స్) అధ్యక్షులు.

రహస్య సైనికోద్యమంలో పాలుపంచుకున్నవే కాక గత ఏప్రిల్ లో జరిగిన సైనిక తిరుగుబాటులో తన పాత్రను కూడా వివరించాలని చెప్పుకోవలసి ఉంటుంది. జౌహాద్‌ను పరోక్షంలో విచారించి ఇదివరకే శిక్ష విధించటం జరిగింది.

పర్షియాలో తీవ్ర భూకంపం

ఇద్దరి మరణం, ముగ్గురికి గాయాలు

తెహరాన్, ఏప్రిల్ 3

పర్షియా పర్వతాలోని బర్మంగ్ పమీప గ్రామంలో నిన్న తీవ్రమైన భూకంపం వచ్చి ఇద్దరు మరణించారు, ముగ్గురు గాయపడ్డారు. సహాయ కార్యక్రమాలు ప్రారంభించబడినవి.

మునిసిపల్ హైస్కూలు హెడ్‌మాస్టరు తొలగింపు పట్ల నిరసన

బాపట్లలో సభ

బాపట్ల ఏప్రిల్ 3

బాపట్ల మునిసిపల్ హైస్కూలు హెడ్ మాస్టరు శ్రీ ఎస్ రాధాకృష్ణను ఆవదేవి నుండి మునిసిపల్ కమిషనరు తొలగించిన చర్యను పురస్కరించుకుని టౌను హాలులో ప్రజాప్రతినిధులచే బహిరంగ సమావేశం యిటీవల జరిగింది. దానికి మునిసిపల్ మాజీ వైస్ చైర్మెను శ్రీ ఎస్. రాధాకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

మునిసిపల్ కమిషనరు వైస్ చైర్మెనులు హెడ్ మాస్టరును తొలగించే సందర్భంలో పాటుపడినట్లు చేసిన చర్యలను సమావేశకర్త శ్రీ వి. ఎల్. సుందరరావు తెలిపారు.

ఈ సందర్భంలోనే శ్రీ వె. సూర్యనారాయణ తన వైస్-చైర్మన్ పదవిని విరమించుకున్నారు.

మునిసిపల్ కమిషనర్, వైస్ చైర్మెనులు యీ విషయంలో చేస్తున్న చర్యలకు మునిసిపల్ కౌన్సిలరు శ్రీ హనీఫ్ సాహెబు విమర్శించారు.

బాపట్ల ప్రజలంతా కలసి కట్టుగా వుండి, కమిషనరు చర్యలను ఖండించి వార్ని యిక్కడ్నించి బదిలీచేయించిచెయో, శిక్షించ బడేటట్టు చూడకపోతే యీ సంస్థ పాడైపోవడం తథ్యమనీ, అందువలన పట్టణంలోనిబిక్యమత్యానికి కూడా భంగం కలగవచ్చునని శ్రీ యక్కటుల శె. ప్రభాకరరావు, ఎన్ ఎల్. మురళీధరరావు, రెండవ వూడివారాయణరావులు మాట్లాడారు.

వచ్చాలుగుతుంది తో గల ఒక కమిటీ ఏర్పాటుచేసి, వారికి హెడ్ మాస్టరుకు జరుగుచున్న అన్యాయం విషయంలో తగుచర్య తీసుకోవానికి అధికారం యివ్వబడింది గా ఒక తీర్మానము గావించారు

శ్రీయుతులు వి.ఎల్. సుందరరావు సమావేశకర్త, మండలి కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి బి. పుల్లయ్య, పట్టణ స్వతంత్ర పార్టీ కార్యదర్శి ఎం.వి.శర్మ, పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి ఎస్.ఎల్. మురళీధరరావు, మునిసిపల్ కౌన్సిల్ మాజీ వైస్ చైర్మన్ ఎస్. రాధాకృష్ణమూర్తి, కౌన్సిలర్లు దండిపీరయ్య, హనీఫ్ సాహెబ్, వై. సూర్యనారాయణ, ఎస్. రామచంద్రరావు, మాజీ కౌన్సిలర్లు బి. వీరారెడ్డి, వి. నారాయణరావు, ప్లీడరు గుమాస్తాల సంఘం వై. శివరామయ్య, ప్లీడరు కె. ప్రభాకరరావు, డాక్టర్ వై. ఎస్. కృష్ణమూర్తి కమిటీ సభ్యులు. (స్వ.వి.)

మైసూర్ అసెంబ్లీలో ప్రతిపక్షం వాకౌట్

బెంగుళూర్, ఏప్రిల్ 3

ముఖ్యమంత్రి వ్యాఖ్యల పట్ల నిరసనగా మైసూర్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యులు నేడు వాకౌట్ చేశారు.

సభలో లోహియాసోషలిస్టు వర్గానికి చెందిన ఒకే ఒక సభ్యుడు ఉభయ సభల సంయుక్త సమావేశంలో గవర్నర్ చేసిన ప్రసంగం ప్రతిని రెండు సార్లు నలిపివేసి సభనుంచి వాకౌట్ చేశారు.

ధన్యవాదాల తీర్మానానికి సభ్యులు ప్రతిపాదించిన సవరణలపై వారిని మాట్లాడ నివ్వటం లేదని ఆయన ఫిర్యాదు చేశారు

సభనుంచి నిష్క్రమించే ముందు ఆసభ్యుడు శ్రీ గోపాల్ గౌడ అన్న మాటలను కొన్నిటిని స్పీకర్ రికార్డులో నుంచి తొలగించారు.

శ్రీ గోపాల్ గౌడ ప్రవర్తన అతమానకరంగా ఉన్నదని ఒక్క కాంగ్రెస్ సభ్యుడు అన్నాడు.

బుడాపెస్ట్‌లో బ్రిటిషు శాస్త్రీయ పరికరాల ప్రదర్శనం

లండన్, ఏప్రిల్ 3

శాస్త్రీయ పరికరాల ఉత్పత్తిదారుల సంఘం వారు ఏప్రిల్ 27 నుంచి మే 9 వరకు బుడాపెస్ట్‌లో బ్రిటిష్ శాస్త్రీయ పరికరాల ప్రదర్శన యేర్పాటు చేస్తారు. 12 బ్రిటిషు ఉత్పత్తి సంస్థలు వారి వస్తువుల్ని ప్రదర్శిస్తాయి. హంగరీ ప్రభుత్వ కొనుగోలు సంస్థవారి కోరికను పురస్కరించుకొని యీ ప్రదర్శన యేర్పాటు చెయ్యబడుతున్నది.

పార్లమెంటుకు కాశ్మీర్ ప్రతినిధులు

ఎన్నికల కార్యక్రమం

జమ్ము, ఏప్రిల్ 3

లోకసభకు జమ్ము, కాశ్మీర్ ప్రతినిధులను రాష్ట్ర నూతన శాసనసభ శనివారం బాడు సిఫార్సు చేయవలసిందని అధికారికంగా ప్రకటించారు.

రాజ్యసభకు రాష్ట్రంనుంచి ఒక సభ్యుని ఎన్నుకోవలసి ఉన్నది ఈ ఎన్నిక మే 21 నాడు జరుగుతుంది.

ప్రపంచ ఆరోగ్య దినం

నగరంలో బహిరంగసభ

హైదరాబాదు, ఏప్రిల్ 3

ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సంవత్సరంగా ఈ నెల 7వ తేదీ సాయంత్రం 6గంటలకు గాంధీభవన్‌లో బహిరంగ సభ జరుగుతుంది.

నల్లగొండ, ఏప్రిలు 3

చిన్నపాదువు పథకాలక్రింద సూర్యాపేట క్లబ్బువారు మూడు వందల రూపాయల పైప్ బాండ్లను కొన్నారు.

జాతీయ పొదుపు పథకంలో డబ్బును వినియోగం చేయడంలో నల్లగొండ జిల్లా మొత్తం మీద యీ క్లబ్బు ముందంజ వేసింది.

సం 802/[illegible]

ప్రకటన

విషయం :- సికింద్రాబాదు కళాశాల గూడా సెకెండ్‌ప్లాంటులో కొత్త వచారాలను తొలగించటానికి కంట్రాక్టు.

కళాశాలగూడా సెకెండ్‌ప్లాంటు మరియు పాత లారీలతో ఎద్దులబండ్లతో తెప్పించిన నగరంలోని చత్త శచారం కొనుగోలుకై 1962-63 సంవత్సరానికి సీలుచేసిన టెండర్లు కోరబడుచున్నది.

క్రింద సంతకం చేసినవారికి టెండర్లను ఈనెల 10వ తేదీ మధ్యాహ్నం పన్నెండు గంటలవరకునమర్పించవలయును.

ప్రతి టెండరుతో రూపాయలు 1000లు అర్నెస్టు మనీడిపాజిట్ చేయవలయును.

చత్త చచారమంతయు ఏప్రిల్ మొదటి తేదీనుండి కళాశాలగూడ సెకెండ్ డిస్పోజల్ ప్లాంటులో నింపబడుతుంది.

కొన్ని నిశ్చరమైన వరతులున్నవి మాత్రమే ఈ టెండర్లు స్వీకరింపబడుతాయి. ఈ వరతులను కార్యాలయమునుండి తెలుసుకొనవలయును.

కొన్ని ముఖ్యమైన వరతులు దిగువ విధంగా ఉన్నాయి.

1 ఆమోదించబడిన టెండరుదారుడు ఈ చత్త చచారమంతయు ప్రతిరోజు తమ స్వంత వాహనాలలో నగరం వెలుపలకు తరలించవలయును.

ఈ విధంగా తరలించే సమయంలో ఆ చత్తంతా రోడ్లమీదపడి అవహ్యంగా తయారు కాకుండా చూడవలసి యుంటుంది.

ఈ చత్త చచారాలను మూడు రోజులకన్న ఎక్కువ నిలువ ఉంచుటకు అనుమతి యివ్వబడదు. ఒకవేళ ఏ కారణంచేతనైనా వరుసగా వారంరోజులపాటు తొలగించని సమయంలో మొదలుగా ఏ విధమైన సూచన చేయకుండానే కాంట్రాక్టు రద్దు చేయబడుతుంది.

కాకూర్ రావ్

2-4-62

అడిషనల్ కమిషనర్

హైదరాబాదు నగర మున్సిపల్ కార్పొరేషన్

సికింద్రాబాదు డివిజన్

అమెరికాకు 50 వేల టన్నుల ఇండియా చక్కెర

టన్నుకు మార్పిడి ఒప్పందం తుదిరూపుకు

వాషింగ్టన్‌లో ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 3

అమెరికా వ్యవసాయ కోత్పత్తులను డాలర్ల చెల్పింపు పద్ధతి కొనుగోలు చేయటానికి దానికై 149 వేల టన్నుల చక్కెరను సరఫరా చేయటానికి ఏడు దేశాలతో ఏర్పాటు తుదిరూపుకు వ్యవసాయాలు నిన్న ఇక్కడ ప్రకటించింది.

ఈ మార్పిడి ఒప్పందం ప్రకారం ఇండియా, బ్రిజిల్, దేశాలు వేల 50 వేల టన్నుల చెక్కెరను అమెరికాకు సరఫరా చేస్తాయి.

కామింగ్ టాంగ్ తైవాన్ పార్మోజా 39 వేల టన్నులు చక్కెరకు, కొలంబియా, పిలీ సాల్వడార్, ఐర్లండ్, గాటిమాలా దేశాల టన్నుల వంతున కూడా అమెరికాకు చక్కెర ఎగుమతి చేస్తాయి.

ప్రపంచ వాణిజ్య ప్రదర్శనంలో అమెరికా పాల్గొనదట

న్యూయార్క్, ఏప్రిల్ 3

యిక్కడ జరుగుతున్న అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రపంచ వాణిజ్య ప్రదర్శనంలో అమెరికా పాల్గొనటం లేదు. విదేశీ వ్యాపార సంస్థలకు యీ వాణిజ్య రంగాన్ని వదిలేసే ఉద్దేశంతో అమెరికా వారిని దీనిలో పాల్గొన వద్దని చెప్పారు అమెరికా కంటా చాలా కొత్తది, పెద్దదయినది 9 ఎకరాల విస్తీర్ణంతల భవనం కొలీసియంలో యీ ప్రదర్శనం మే నెల 11 నుంచి 22 వ తేదీ వరకు ఉంటుంది.

ట్రక్కు ప్రమాదంలో ఒకని మృతి

రాజకోట, ఏప్రిల్ 3

రాజకోట్ పట్టణం సమీపంలో నిన్న ఒక ట్రక్కు ప్రమాదం సంభవించింది ఒకరు మరణించారు. ఇంకొకరు గాయపడటం జరిగినది మాధాపురం అనే గ్రామంవద్ద ట్రక్కు తల్లక్రిందులైనది.

తెన్నాబ్రాజ్యాంగ ప్రతిపాదనలు

మరోసారి పరిశీలన

లండన్, ఏప్రిల్ 3

వ్యక్తిగత హక్కులకు, మైనారిటీల ప్రయోజనాలకు రక్షణ కల్పిస్తున్న 26 అంశాలుకల రాజ్యాంగం సూపాయాను బ్రిటిష్ వలస వ్యవహారాల కార్యదర్శి రెజినాల్డ్ మాడ్లింగ్ నిన్న కెన్యా రాజ్యాంగ మహానసకు సమర్పించారు.

దేశానికి నిష్పాక్షిత, స్వతంత్రాధికారాలు కల న్యాయ వ్యవస్థ ఉండాలని ఈ రాజ్యాంగం నొక్కి వక్కాణిస్తున్నది, వ్యక్తులకు ఈ రాజ్యాంగం "నిర్మించిన రక్షణలు" కల్పిస్తున్నదని వాటిని కోర్టుల ద్వారా అమలుపరచుకోవచ్చు.

పద్మనాభన్ కేసు

సాక్షులుగా కె వి రంగారెడ్డి చెన్నారెడ్డి జె వి. అనుపిలవ

నుత్తరువు ముద్దాయి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఏప్రిల్ 3

ఫ్లాట్ పల్లి కేసు సంబంధించి, తెలంగాణా మహాసభ కార్యదర్శి శ్రీ ఆ. వి. పద్మనాభన్‌ను హైదరాబాద్ నగర మేజిస్ట్రేట్ శ్రీ డి. వెంకటేశ్వరరావు ప్రొసీజరు కోడ్ 342 ఎక్కువ క్రింద నిన్న విచారించారు.

శ్రీ పద్మనాభన్ 36 ప్రశ్నావళిని మేజిస్ట్రేటుకు కోర్టుకు సమర్పించారు. ఆయన సమర్పించినప్రశ్నావళిలో మాజీ ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి, ప్లానింగ్ మంత్రి డాక్టర్ ఎమ్, చెన్నారెడ్డి, హోమ్‌మంత్రి శ్రీ జె. వి నరసింగరావు, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎ. కె. కె. నంబియార్ పేర్లు కూడా ఉన్నాయి.

శ్రీ పద్మనాభన్ పై 1961 జూలై 16వ తేదీనాడు రాజా ప్రతాప గిర్ జి కోరికలో జరిగిన బహిరంగ సభలో తెలంగాణా, ఆంధ్ర ప్రాంత ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టే ప్రసంగం చేశారని నేరం ఆరోపించటం జరిగిన విషయం పాఠకులకు విదితమే.

పద్మనాభన్ ఆరోపణలను నిరాకరించారు

శ్రీ ప్రేమ్‌కుమార్ సైగల్ నిందితుని తరపున వాదిస్తున్నారు.

రోటరీక్లబ్ సమావేశం

హైదరాబాదు, ఏప్రిల్ 3

హైదరాబాదు రోటరీక్లబ్ సమావేశం యీనెల 4 తేదీన టిజాహోరిటలులో జరుగుతుంది శ్రీ గవర్నర్ ఇబ్రహీం ఫీహాయ్ వుపన్యసిస్తారు.

రేపే మధ్యాహ్నం 3-15కు
మ్యాట్నీతో విడుదల!
మానవ కన్యను వరించి, వివాహమాడదానికి
ఎన్నో ఆటంకాలకు లోనైన శివకుమారుడు,
సుబ్రహ్మణ్య స్వామి గాథ...
శ్రీ వెంకటేశ్వర ప్రొడక్షన్స్ సమర్పించు
వరసువారి
(శ్రీ)వల్లి కల్యాణం
(తెలుగు)

(శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వారి ప్రణయగాథ)
(ఆకర్షణీయమైన గేవాకలర్ లో)
శివాజీగణేశన్, పద్మిని, రాగిణి, టి ఆర్. మహాలింగం, చంద్రబాబు
కథాత్మకం సంభాషణలు సంగీతం
టి ఆర్. రామన్న శ్రీశ్రీ టి చలపతిరావు
అశోక్ హైదరాబాదు * మనోహర్ సికిందరాబాదు
రోజు 3 ఆటలు : 3-15 6-30 9-30
—త్వరలో—